# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 9, జూన్ 2023 | 16 పేజీలు


## నీలి విప్లవంతో చేపలను ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నాము

- కాళేశ్వరం జలాలతో చెరువులు నిండుకుండలా మారాయి - మంత్రి గంగుల కమలాకర్



2లో...

# ప్రతిష్టాత్మకం కానున్న రామగుండం



2 లో..

కాపుల కోటగా మారుతున్న నియోజక వర్గం

మూడు పర్యాయాలు ఎమ్మెల్యేలుగా మున్నూరు కాపులే

ప్రధాన పార్టీలన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వైనం

రోజు రోజుకు మారుతున్న రాజకీయ ఎత్తు గడలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం మున్నూరు కాపు సామాజిక వర్గానికి పెట్టని కోటగా తయారవుతుంది. అసెంబ్లీ నియోజక వర్గాల పునర్విభజన అనంతరం జరిగిన మూడు పర్యాయాలు మున్నూరు కాపు సామాజిక వర్గంకు చెందిన అభ్యర్థులు గెలుపొందారు. 2009వ సంవత్సరంలో అసెంబ్లీల పునర్విభజన తరువాత మూడు పర్యాయాలు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఇందులో 2009లో స్వతంత్ర అభ్యర్థిగా సోమారపు సత్యనారాయణ గెలుపొందారు. ఆ తరువాత 2014లో జరిగిన ఎన్నికలలో సోమారపు సత్యనారాయణ టిఆర్ఎస్ పార్టీ టిక్కెట్‌పై పోటీ చేసి గెలుపొందారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న కోరుకంటి చందర్ 2018 డిసెంబర్‌లో జరిగిన ఎన్నికలలో కోరుకంటి చందర్ సింహం గుర్తుతో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. అయితే ఈ మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందిన ఇద్దరు కూడా మున్నూరు కాపు సామాజిక వర్గం కావడం గమనార్హం.

## ఈవిఎం గోడౌన్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



9లో...

**కరీంనగర్ ప్రభాతవార్త:** గురువారం జిల్లా కేంద్రంలోని ఈవిఎం గోడౌన్‌ను వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ పరిశీలించారు.






## పేద ప్రజల అభ్యున్నతి కోసం పని చేస్తాం

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



16లో...

**చందుర్తి, ప్రభాతవార్త :** పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో రుద్రంగి పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని ఉమ్మడి మానాల ప్రజలకు జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.



2లో...

## మండు టెండల్లోనూ నీటితో కళకళలాడుతున్న చెరువులు

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ

గర్రెపల్లి గ్రామంలో ఊరూర చెరువుల పండుగ

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** మండు టెండల్లోనూ జిల్లాలో చెరువులు నీటితో కళకళలాడటం సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. గురువారం రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో నిర్వహించిన ఊరూర చెరువుల పండుగ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ, కాళేశ్వరం ఇఎన్‌సి నల్లా వెంకటేశ్వర్లుతో కలిసి పాల్గొన్నారు.




# ప్రతిష్టాత్మకం కానున్న రామగుండం

మొదటి పేజి తరువాయి..

అంటే రామగుండం నియోజక వర్గంలో మున్నూరు కాపు సామాజిక వర్గం కన్నా అధికంగా ఉన్న సామాజిక వర్గాలకు ఏ రాజకీయ పార్టీలు టికెట్ ఇవ్వకుండా ఉండటం ఒక అంశం అయితే.. ఆయా పార్టీలలో అంత పెద్దగా పార్టీ టికెట్ కోసం పోటీ చేసే ఆసక్తి కనబరచకపోవడం కూడా మరో కారణంగా భావిస్తున్నారు. అయితే ఈ సారి అధికార టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీ నాయకులు కూడా రామగుండం నుంచి పోటీ పడుతున్నారు. ఈ సారి అధికార పార్టీలో టికెట్ ఆశిస్తున్న ఆశావాహుల సామాజిక వర్గంకు ఉన్న ఓట్ల సంఖ్య కూడా పరిగణలోకి తీసుకుంటారని తెలుస్తోంది. ఎందుకంటే ప్రధానంగా ఉన్న రాజకీయ పార్టీలలో మున్నూరు కాపు సామాజిక వర్గానికి నియోజక వర్గంలో ఉన్న ఓట్ల సంఖ్యను కూడా పరిగణలోకి తీసుకొని గెలుపు అంచనాలు పరిగణలోకి తీసుకొని టికెట్ ఇచ్చే నిర్ణయాలను తీసుకోవడానికి కూడా పార్టీ అధిష్టానం ముందుకు పోతున్నట్లు సమాచారం. అలాగే ఈ సారి రామగుండంలో మహిళా అభ్యర్థి కూడా టికెట్ ఆశిస్తున్న ఆశావాహుల జాబితాలో ఉన్నారు. ఏది ఏమైనా ఈ సారి ఏ రాజకీయ పార్టీలు అయినా టికెట్ కేటాయింపు విషయంలో చాలా ప్రతిష్టాత్మకంగా పరిగణించే అవకాశాలు ఉన్నాయని పలువురు సీనియర్ రాజకీయ నాయకులు, పరిశీలకులు భావిస్తున్నారు. ఎదుటి రాజకీయ పార్టీ అభ్యర్థి సామాజిక వర్గాన్ని పరిగణలోకి తీసుకుంటారనే చర్చ రావడం ప్రముఖ చర్చనీయాంశం. రెండు పార్టీలకు ఒకే సామాజిక వర్గాలకు టికెట్ కేటాయించడం అంత సులభంగా సాధ్యం కాదన్న చర్చ కూడా జరుగుతుంది. ఎందుకంటే రాష్ట్రంలో అధికారంలోకి మూడవ సారి మెజారిటీ సంఖ్యలో అసెంబ్లీ సీట్లు సాధించి హ్యాట్రిక్ సాధించాలన్న ప్రధాన కోరికతో టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీ ఆచి తూచి ముందుకు అడుగులు వేస్తున్నారు. ఈ సారి ఎట్టి పరిస్థితులల్లోనూ తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టాలని భాజపా, కాంగ్రెస్ రెండు జాతీయ పార్టీలు కూడా వ్యూహాత్మకంగా అడుగులు వేయడం, రాష్ట్ర వ్యాప్తంగా రోజు రోజుకు మారుతున్న సమీకరణల క్రమంలో ఈ సారి ఎన్నికలను ప్రధాన రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు కనిపిస్తుంది.

# మండు టెండల్లోనూ నీటితో కళకళలాడుతున్న చెరువులు



మొదటి పేజి తరువాయి..

గురువారం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో నిర్వహించిన ఊరూర చెరువుల పండుగ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, కాళేశ్వరం ఇఎన్సి నల్లా వెంకటేశ్వర్లుతో కలిసి పాల్గొన్నారు. ఊరూర చెరువుల పండుగకు విచ్చేసిన కలెక్టర్‌కు గ్రామస్తులు బోనాలు, బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు. గ్రామస్తులతో కలిసి కలెక్టర్ బతుకమ్మ ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో చెరువు బాగుంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, రైతులతోపాటు సంబంధ వర్గాల వారికి చెరువుల వల్ల ఉపయోగం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో నీటి పారుదలపై ప్రత్యేక దృష్టి సారించి, సిఎం కెసిఆర్ మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడిక తీశారని, భారీ ప్రాజెక్ట్ నిర్మాణంతో వాటిని చెరువులకు అనుసంధానం చేయడం ఫలితంగా వేసవి కాలంలోనూ చెరువులు నీటితో కళకళలాడుతున్నాయని కలెక్టర్ తెలిపారు. కాళేశ్వరం ఈఎన్సి నల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పెద్ద ఎత్తున చెరువుల పండుగను ఘనంగా నిర్వహించుకుంటున్నామని, ప్రత్యేక రాష్ట్రంలో భారీ ప్రాజెక్టుల నిర్మాణంతోపాటు చిన్న నీటి పారుదల రంగంలో మిషన్ కాకతీయ ద్వారా బలోపేతం చేయడం వల్ల రైతులకు, గ్రామ ప్రజలకు లబ్ధి చేకూరిందని న్నారు. కార్యక్రమంలో ఎంపిపి బాలాజీ రావు, గ్రామ సర్పంచ్ వి.సుజాత, ఎంపిటిసి పులి అనూష, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు, ఎంపిడిఓ శశికళ, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.

# నీలి విప్లవంతో చేపలను ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నాము

మొదటి పేజి తరువాయి..

**కరీంనగర్ ప్రభాతవార్త:** మత్స్యరంగం అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని రెవెన్యూ గార్డెన్స్‌లో జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో గురువారం నుంచి 3 రోజులపాటు నిర్వహించనున్న ఫిష్‌ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారు. అనంతరం ఫుడ్ ఫెస్టివల్‌లో ఏర్పాటు చేసిన స్టాల్‌లలో ఏర్పాటు చేసిన వివిధ రకాల చేప వంటకాలు, వాటి ద్వారా లభించే పోషకాలు, వాటి పెరుగుదల తదితర విషయాల గురించి మత్స్యశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడిక తీత తీయడం, నీటి ప్రాజెక్టుల నిర్మాణం వల్ల వ్యవసాయ రంగంతోపాటు మత్స్యరంగం మంచి ప్రగతిని సాధించిందని మంత్రి తెలిపారు. మత్స్యకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నీటి వనరులలో ఉచితంగా చేప, రొయ్య పిల్లలను వేస్తుందని 2014-15 నుండి 2022-2023 వరకు జిల్లాలో 100% రాయితీపై 1234.48 లక్షల చేప పిల్లలు రూ.1045.14లక్షలు ఖర్చు చేసిందని అలాగే 155.87లక్షల రొయ్య పిల్లలను రూ.343లక్షలు ఖర్చు చేసిందని తెలిపారు. సమీకృత మత్స్య అభివృద్ధి పథకం కింద 4189 యూనిట్లకు రూ.2386.07లక్షలు ఖర్చు చేసిందని మంత్రి తెలిపారు. కాళేశ్వరం లిఫ్ట్



ఇరిగేషన్ ద్వారా జిల్లాలోని అన్ని చెరువులక, కుంటలలో నీరు నింపడం వల్ల జలకళ ఉట్టిపడుతున్నదని, ఇందులో చేపల ఉత్పత్తి గణనీయంగా పెరిగిందని మంత్రి అన్నారు. మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, నగర మేయర్ వై.సునీల్‌రావు, జిల్లా మత్స్యశాఖ అధికారి దేవేందర్, ముఖ్య ప్రణాళిక అధికారి కొమురయ్య, మత్స్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండు వేసవిలోనూ నిండు కుండల్లా చెరువులు

**చెరువులకు పూర్వ వైభవం తెచ్చిన ఏకైక నాయకుడు సిఎం కెసిఆర్**

**బతుకమ్మ ఎత్తిన కలెక్టర్,జెడ్పి చైర్‌పర్సన్**

**గంగమ్మ తల్లికి బోనం సమర్పించిన**

**జెడ్పిచైర్‌పర్సన్ దావ వసంత,కలెక్టర్ యాస్మిన్ భాష**

**జగిత్యాల రూరల్ మండల లక్ష్మీపూర్ గ్రామంలో**

**ఘనంగా ఊరూరా చెరువుల పండుగ**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** వేసవి కాలంలోనూ నిండుకుండలా నీటితో చెరువులు ఉన్నాయని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష పేర్కొన్నారు.జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష,పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ చెరువులన్నీ నిండుకుండల్లా దర్శనమిస్తున్నాయంటే అది కేవలం సిఎం కెసిఆర్ గొప్పతనమేనని జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో చెరువుల వద్ద ఏర్పాటు చేసిన ఊరూరా చెరువుల వద్ద ఏర్పాటు చేసిన ఊరూరా చెరువుల పండుగలో ముఖ్య అతిథిగా జెడ్పిచైర్‌పర్సన్ దావ వసంతసురేష్,జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష.ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి డప్పులు,బోనాలు,బతుకమ్మలు,మత్స్య కారులతో కలిసి చెరువు కట్టుకు ఊరేగింపుగా వెళ్లి కట్ట మైసమ్మ తల్లికి,గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.సభా ప్రాంగణ ఆవరణలో మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ తీసుకువచ్చిన మిషన్ కాకతీయతో చెరువులను పూర్వ వైభవం వచ్చిందన్నారు.పదేండ్ల క్రితం ఏ చెరువును చూసినా ఒక్క చుక్క నీరు ఉండేది కాదని,చెరువులను కాపాడాలనే సోయి కూడా గత పాలకులకు



ఉండేది కాదన్నారు.చెరువులపై ఆధారపడిన కులవృత్తులకు బతుకుదెరువు లేక విలవిలలాడుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ మిషన్ కాకతీయతో జీవం పోశారని స్పష్టం చేశారు.మండు వేసవిలో కూడా చెరువులన్నీ నిండు కుండల్లా కనిపిస్తున్నాయంటే అది ప్రభుత్వం పనితీరుకు నిదర్శనం అని అన్నారు.చేపల దిగుమతి చేసుకునే స్థాయి నుండి ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి సిఎం కెసిఆర్ రాష్ట్రాన్ని తీసుకువచ్చారన్నారు. అంతరించి పోతున్న కుల వృత్తులను కాపాడుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని అన్నారు. సిఎం కెసిఆర్‌కు ఉన్న విజన్‌తో దేశంలోనే తెలంగాణ అన్ని రంగాల్లో నెంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెరుకు జాన్, ఎంపిటిసి సునీతలక్ష్మణ్, ఆత్మ చైర్మన్ రాజిరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు సత్తిరెడ్డి, డిపివో దేవరాజ్, ఎంపిడివో రాజేశ్వరి, ఎంఆర్‌వో, ఎఈవో, ఎంపివో, నాయకులు, అధికారులు, మహిళలు, మత్స్యకారులతో కలిసి పాల్గొన్నారు.





# వల్భాపూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దుతా

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**

**వీణవంక, ప్రభాత వార్త:** నేను ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత నా స్వంత గ్రామంగా భావించుకుంటున్న వల్భాపూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దుతామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. గురువారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని వల్భాపూర్ గ్రామంలోని చెరువు పండుగ సందర్భంగా గ్రామ సర్పంచ్ రఘుపాల్ రెడ్డి, ప్యాక్ డైరెక్టర్ కావ్య శ్రీనివాస్ రెడ్డి భారీ ఏర్పాట్లు చేయగా మహిళలు బోనాలతో, బతుకమ్మలతో ఊరేగింపుగా చెరువు వద్ద చేరుకోగా దీనికి ముఖ్య అతిథిగా హుజరై వేడుల్లో పాల్గొనగా గ్రామస్థులు భారీ స్వాగతం పలికారు. అనంతరం కట్ట మైసమ్మకు మొక్కులు చెల్లించుకున్నారు. పండుగను విజయవంతం చేసుకున్న గ్రామస్థులకు శుభాకాంక్షలు తెలిపారు.



# మండలంలో ఊరురా చెరువుల పండుగ

**శంకరపట్నం, ప్రభాత వార్త:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శంకరపట్నం మండలంలోని అన్ని గ్రామాల్లో చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని 24 గ్రామాలు ఉన్నాయి. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అన్ని గ్రామాల్లోని చెరువుల వద్ద ప్రత్యేక అలంకరణలు చేసి సమావేశాలను నిర్వహించి రైతులకు, గ్రామస్థులకు చేపలతో, మటన్, చికెన్ వంటలు చేసి భోజనాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిపి సరోజన, తహశీల్దార్ గూడూరి శ్రీనివాస్ రావు, మండల ప్రత్యేక అధికారి జి. సునీత, ఎంపిడివో ఎండి. ఖాజా బషీరొద్దీన్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీకాంత్, ఎస్సారెస్పి డిఈ కవిత, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, అనుబంధ సంఘాల నాయకులు, వివిధ శాఖల అధికారులు, రైతులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పెద్దపల్లిలో జూన్ 12న ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర తెలంగాణ ఉద్యమకారుల జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈనెల 12న సోమవారం సాయంత్రం ఏడు గంటలకు పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద తెలంగాణ ఉద్యమ నాయకులు, ప్రజాహిత వ్యవస్థాపకులు చింతలపాణి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యమకారులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ పరిసర ప్రాంత ఉద్యమకారులు భారీగా సంఖ్యలో హాజరై ఉద్యమకారుల ఐక్యతను తెలియజేయాలని వారు కోరారు. 2001 నుండి 2014 వరకు తెలంగాణ రాష్ట్రం కోసం తమ జీవితాలను పక్కన పెట్టి ఉద్యమం చేసిన ఉద్యమకారులు ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి హాజరు కావాలని ప్రభుత్వానికి తమ బలాన్ని తెలియజేయాలని అన్నారు. సిఎం కేసీఆర్ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా ఉద్యమకారులు తమ గుర్తింపు కోసం ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొనాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో జంగం కొమురయ్య, ఈద లక్ష్మయ్య, తొట్ల రాజకొమురయ్య, జిగురు రాజేందర్, కొలనూర్ రాజేశం, చేరాలు, అమ్ముల మల్లయ్య, మల్లేష్, సదయ్య, ఎర్రయ్య, రంగయ్య, శంకరయ్య, భూమయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కొలనూర్‌లో వివాహానికి ఆర్థిక సహాయం చేసిన బొద్దుల లక్ష్మణ్

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలంలోని కొలనూర్ గ్రామానికి చెందిన కి.శే. పల్లె రాజయ్య కూతురు వివాహానికి ఆర్థిక సహాయం అందించాలని స్థానిక నాయకులు కేసీఆర్ సేవాదళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పద్మశాలి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి మండల జడ్‌పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ను కోరగా వారు వెంటనే స్పందించి కేసీఆర్ సేవా దళం నాయకుల ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ ఆర్థిక సహాయం అందించిన బిసి ఉద్యమ నాయకుడు బొద్దుల లక్ష్మణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు దండే వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాతళ్ళ కాంతయ్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్, తౌటం జనార్దన్, సతీష్, రాజేశం, రమేష్, సుమన్, రాజయ్య, ఇంజపురి సంపత్, నిఖిల్, సాగర్, ఆరేపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ దేవత విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలం, బయమ్మపల్లి గ్రామంలో శ్రీ భూ లక్ష్మి, మహాలక్ష్మి బొడ్రాయి, పోచమ్మ గుడి, విగ్రహ మహోత్సవ కార్యక్రమంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయ రమణ రావు, మాజీ గుజ్జుల రామకృష్ణారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తెలుసూరి కొమురయ్య, ఉప సర్పంచ్ గిరాం సాంబమూర్తి, ఆలయ కమిటి సభ్యులు మాజీ ఎమ్మెల్యేలను ఆహ్వానించి వారికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.... గ్రామ ప్రజలు పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆ గ్రామ దేవతలు వారికి అండగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పడల రాజు, నరేష్, కాంగ్రెస్ నాయకులు, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు శనిగర రమేష్, పృథ్వీరాజ్, మండల ప్రధాన కార్యదర్శి కుక్కల మహేందర్, తదితర నాయకులు పాల్గొన్నారు.



## అదుపుతప్పి బొగ్గులారీ బోల్తా

**మంథని - ప్రభాతవార్త:** మంథని పట్టణ శివారులోని మాతాశిశు సంరక్షణ కేంద్రం వద్ద గురువారం బొగ్గులారి అదుపు తప్పి బోల్తాపడింది. భూపాలపల్లి నుండి గోదావరిఖని వెలుతున్న బొగ్గు లారీ టిఎస్ 19 టి 1557 నంబర్‌గల లారీ మాతాశిశు ఆసుపత్రి వద్దకు రాగానే మూలమలుపు వద్ద ఒక్కసారిగా అదుపుతప్పి బోల్తా పడింది. కాగా వెనుకాలే వస్తున్న మంథని ఎస్సై వెంకటేశ్వర్ వెంటనే తన సిబ్బందితో కలిసి లారీలో ఉన్న డ్రైవర్ రూపేష్‌ను రక్షించి ఎస్సై తన వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో అక్కడ ఏలాంటి వాహనాలు లేకపోవటంతో పెద్ద ప్రమాదం తప్పింది.



## ఉపాధిహామి పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**మంథని రూరల్ - ప్రభాతవార్త**



ఉపాధిహామి పథకాన్ని కేంద్రప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని నాగారం గ్రామంలోని ఉపాధిహామి పనులు చేసే కూలీలతో ఆయన మాట్లాడారు. ఉపాధిహామి పనులను నిర్వీర్యం చేసేవిధంగా కేంద్ర ప్రభుత్వం విధివిధానాలను తీసుకవస్తుందని దీనతో పేద కూలీలు ఉపాధిని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. గతంలో ఇచ్చేబిల్లులను తీసేసిందని ప్రస్తుతం కేవలం కొలతలనే ఆధారంగా కూలీలకు డబ్బులు ఇస్తానని చెప్పటంతో ఈ పథకాన్ని తీసేసే ఆలోచనలో కేంద్రప్రభుత్వం ఉందన్నారు. ఇప్పటికైన కే ంద్రప్రభుత్వం ఉపాధిహామిని నిర్వీర్యం చేసే ఆలోచనలను మానుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబు రవి, కూలీలు రాం రాజయ్య, గోపి, సతీష్,రాజ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

**మంథని రూరల్ - ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును మండల బిఆర్‌ఎస్ అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్ గురువారం పలువురు లబ్దిదారులకు పంపిణీ చేశారు. జడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆదేశాల మేరకు మండలంలోని చిన్నఓదాల, శ్రీరాముల పల్లి గ్రామాలు చెందిన లబ్దిదారులు పోయిల స్వప్న, పుప్పాల రామక్కకు చెకు ్కలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాతనే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందరికి వస్తున్నాయని సిఎం సహాయనిధి చెక్కులను సకాలంలో లబ్దిదారులకు అందించటానికి జడ్పీచైర్మన్ పుట్ట మధు కృషి విశేషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల పద్మబాపు, మండల యూత్ అధ్యక్షుడు కొండ రవిందర్,, నాయకులు సుమన్, బాపు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రచ్చపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరభ్యాసం

**మంథని రూరల్ - ప్రభాతార్త**



మండలంలోని రచ్చపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం చిన్నారులకు సర ్పంచ్ కనవేన శ్రీనివాస్ ఆధ్వర్యంలో అక్షరభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వార బాలింతలకు, గర్భిణీలకు పౌష్టికాహారం అందిస్తుందన్నారు. చిన్నారుల ఎదుగుదలకు ఈ పౌష్టికాహారం ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని చిన్నారులు అదిత్యవర్ధన్, మనిష్క, సిరి, ఇస్సాకి అక్షరభాస్యంతో పాటు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నామని సరిత, అషడపు సునిత, ఉపసర ్పంచ్ గుర్రాల సదానందం, కార్యదర్శి హరీష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు

# జమ్మికుంట ప్రభుత్వ హాస్పటల్‌లో గైనకాలజిస్ట్ సేవలు లేనట్టేనా

**గైనకాలజిస్ట్ డాక్టర్ నందితా రెడ్డి డిప్యూటేషన్ రద్దు పై చర్చ**

**-- 30 పడకల ఆసుపత్రి భవిష్యత్తు శ్యూనమేనా**

**-- జమ్మికుంటకు వచ్చే బాలింతల పరిస్థితి ఏమిటి**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి గ్రహణం వీడి అభివృద్ధి పథంలోకి దూసుకు వెళ్తున్న సమయంలో గైనకాలజిస్ట్ డాక్టర్ నందితా రెడ్డి డిప్యూటేషన్ రద్దు చేసి హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళిపోతున్నారు అనే సమాచారంతో స్థానికంగా చర్చ జరుగుతుంది. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 30 పడకలతో సకల సౌకర్యాలతో నిర్మించనప్పటికి మొదటి నుండి డాక్టర్ల కోరతతో హాస్పటల్ లో పరిస్థితి దిగజారిపోయింది. జమ్మికుంట పట్టణం కాకుండా మండలంలోని గ్రామాలు చుట్టుపక్కన ఉన్న మండలాల నుండి ఎంతో మంది రోగులు వైద్యం కోసం జమ్మికుంట ప్రభుత్వ హాస్పటల్‌కు వచ్చేవారిని అప్పుడు వైద్య సిబ్బంది కోరత ఉండడంతో చిన్న చిన్న సమస్యలకు కూడా హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేవారు పెద్ద పెద్ద సమస్యలు ఉంటే వరంగల్ ఎంజీఎం లేదా కరీంనగర్ ప్రభుత్వ హాస్పటల్ కు పంపేవారు. కరోనా సమయంలో జమ్మికుంట ప్రభుత్వ హాస్పటల్ ను కోవిడ్ సెంటర్ గా మార్చి కరోనా రోగులకు చికిత్స అందించారు. అనంతరం హాస్పటల్ లో సరైనా సేవలు లేకుండా సరైన వైద్యులు లేకపోవడంతో ఈ హాస్పటల్ పరిస్థితి పూర్తిగా దిగజారిపోయింది. ఈ మధ్యకాలంలో గతంలో సూపరిండెంట్ గా పనిచేసిన డాక్టర్ సురేష్ ఆధ్వర్యంలో హాస్పటల్ కొంచెం కొంచెం డెవలప్‌మెంట్ కాగా ప్రస్తుత సూపరిండెంట్ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో హాస్పటల్ డెంటల్ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో హాస్పటల్ లో వైద్య సదుపాయాలు మెరుగుపరుస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం గవర్నమెంట్ హాస్పటల్ లో డెంటల్ పిల్లల వైద్య నిపుణులు ముఖ్యంగా గర్భిణీ స్త్రీల కోరకు గైనకాలజిస్ట్ డాక్టర్ నందితా రెడ్డి పోస్టింగ్ హుజురాబాద్ అయినప్పటికి డిప్యూటేషన్ పై జమ్మికుంట హాస్పటల్ కు వచ్చి ఆమె సేవలు పేద ప్రజలకు అందించడం గమనించదగ్గ విషయం.



ఒకప్పుడు ఒకటి రెండు డెలివరీ కేసులు మాత్రం వచ్చే జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి నేడు నెలకు సుమారు 20 నుండి 30 కేసుల వరకు వస్తున్నాయని పేషంట్లకు గైనకాలజిస్ట్ డాక్టర్ నందితా రెడ్డి సేవలందించడం సుఖ ప్రసవాలకు ఆమె ప్రాధాన్యత ఇవ్వడం రోగుల పట్ల బాధ్యతతో మెలగడం హాస్పటల్ అభివృద్ధికి ఒక కారణం కానీ ఇప్పుడిప్పుడే అభివృద్ధి పడుతుందున్న హాస్పటల్ డాక్టర్ నందితా రెడ్డిని డిప్యూటేషన్ రద్దు చేసి మళ్ళీ హుజురాబాద్ కు పంపిస్తున్నారు అన్న సమాచారంతో జమ్మికుంటలో చర్చనీయాశంగా మారింది. కోట్ల రూపాయల నిధులను ఖర్చు పెట్టి 30 పడకల హాస్పటల్ ను జమ్మికుంటలో నిర్మిస్తే కేవలం వైద్యుల సేవలు లేక హాస్పటల్ ను జమ్మికుంటలో నిర్మిస్తే కేవలం వైద్యుల సేవలు లేక ఆసుపత్రిలో వెలవెల పోవడం కనిపిస్తుంది. హాస్పటల్‌కు మూల స్తంభమైన గైనకాలజిస్ట్ సేవలు అవసరమని ఇక్కడ డాక్టర్ 24 గంటలు అందుబాటులో ఉంటే పేద కుటుంబ గర్భిణీలకు కొండంత అండగా ఉంటుందని గైనకాలజిస్ట్ డాక్టర్ నందితా రెడ్డి డిప్యూటేషన్ రద్దు చేసి జమ్మికుంట లోనే వైద్య సేవలు అందించే విధంగా జిల్లా కలెక్టర్ జిల్లా వైద్యాధికారి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ని మండల ప్రజలు కోరుతున్నారు.

# రాష్ట్రంలో చెరువులలో జలకళ , దేశానికి ఆదర్శం మిషన్ కాకతీయ

**నిండు కుండలా చెరువులు**

**వేసవిలో మత్తడి పారుతున్న చెక్‌డ్యాంలు**

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

రాష్ట్రంలోని చెరువులు కుంటలు,నీటితో కలకళలాడుతున్నాయని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ చింత కుంట చెరువు కట్ట వద్ద ఊరూరా చెరువుల కార్యక్రమంలో భాగంగా పాల్గొని మహిళలతో కలిసి భోనాలు,దీపాలు,బతుకమ్మలతో బయలుదేరి చెరువు కట్టపై గల కట్ట మైసమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి,దీపాలు,బతుకమ్మలు చెరువులో వదిలిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వాల హాయంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన చెరువుల పునరుద్ధరణ కోసం సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన మిషన్ కాకతీయ పథకం దేశంలో సరికొత్త విప్లవం సృష్టించిందని,దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే సంజయ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం చింత కుంట చెరువు కట్టపై నిర్వహించిన ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు.మిషన్ కాకతీయ పథకం ద్వారా ప్రతి చెరువులో పూడికతీత పనులు చేపట్టి జలకళ తీసుకొచ్చిన మహోన్నత నాయకుడు సిఎం కెసిఆర్ అన్నారు.రైతులతో పాటు మత్స్యకారుల సంక్షేమం కోసం చెరువులలో చేపలు పెంచేందుకు ఉచితంగా చేప పిల్లల్ని పంపిణీ చేసి వారి ఆర్థిక అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు.రాష్ట్రంలో నిర్దేశించిన లక్ష్యానికి మించి వ్యవసాయ ఉత్పత్తులు పండుతున్నాయని తెలిపారు.చెరువుల్లో గుర్రపు డొక్కా పెరగడానికి ముఖ్య కారణం మురుగు నీళ్లతో చెరువు నిండడమే గత పాలకుల నిర్లక్ష్యంవల్ల డ్రైనేజి వ్యవస్థ పట్టణ ప్రణాళిక లేక పట్టణం చెరువులు అస్తవ్యస్తంగా తయారయ్యాయని అన్నారు.అతి తక్కువ కాలంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిల్ వచ్చిన తర్వాత జగిత్యాలను అభివృద్ధి చేసుకున్నామని,ప్రతి చెరువు వద్ద గంగమ్మ గుడికి నిధులు వెచ్చించి బాగు చేసుకున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మాధురి,మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,డిఎమ్ఎచ్‌వో శ్రీధర్, కమిషనర్ డా.నరేష్,డిఈ రాజేశ్వర్, కౌన్సిలర్‌లు పద్మపవన్, రాజ్‌కుమార్, లత శంకర్, శ్రీలత, కూతురు పద్మ, బోడ్ల జగదీష్, అవారి శివ, ఎఫ్‌సిఎస్ చైర్మన్ గుమ్ముల అంజయ్య, నాయకులు శంకర్,గంగారాం,రా జు ,అంజన్న, శ్రీనివాస్, ఎఫ్‌సిఎస్ డైరెక్టర్ పవన్, ఏవో శ్రీనివాస్ గౌడ్,మ హిళలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చెరువుల పునరుద్ధరణతో పల్లెలు కళకళాలాడుతున్నాయి

**-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే**

**కల్వకుంట్ల విద్యాసాగర్**

*మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్టం అవిర్భావించిన తరువాతే చెరువుల పునరుద్దణ సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలోనే సాధ్యమైందని చెరువుల పునరుద్దరణతో పల్లెలు కళకళాలాడుతున్నాయని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ తెలిపారు. గురవారం తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మెట్‌పల్లి మండలంలోని బండలింగాపూర్, మేడిపల్లి గ్రామాల్లో నిర్వహించిన చెరువుల పండుగకు అడిషనల్ కలెక్టర్ మంద మకరందతో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు హాజరయ్యారు. కాగా గ్రామానికి వచ్చిన అడిషనల్ కలెక్టర్, ఎమ్మెల్యేలను ప్రజాప్రతినిధులు, నాయకులు, మత్స్యకారులు బోనం ఎత్తుకుని బతుకమ్మలతో, ఆటపాటలతో ర్యాలీ నిర్వహించి ఘన స్వాగతం పలికారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్టం ఆవిర్భావం తరువాత సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణం, చెరువుల పునరుద్దరణ వంటి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టి రాష్టాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్ళారాన్నారు. అలాగే మత్స్యకారుల అభివృద్ధి కోసం ఉచితంగా చేపలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసి ఎంతో ప్రగతిని సాధించిందని అడిషనల్ కలెక్టర్ మంద మకరంద తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఒ వినోద్‌కుమార్, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపిపి మారు సాయిరెడ్డి, సర్పంచ్‌లు పీసు తిరుపతిరెడ్డి, జంగిటి అంజయ్య, బిఆర్ఎస్ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఊరూరా ఘనంగా చెరువుల పండగ

**- బతుకమ్మలతో ఆడిపాడిన మహిళలు**

*గంగాధర ప్రభాతవార్త:*



గంగాధర మండలంలో దశాబ్ది ఉత్సవాలలో బాగంగా ఊరురా బతుకమ్మ సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. నాగిరెడ్డిపూర్, గంగాధర గ్రామాలతో పాటు తదితర గ్రామాలలో దసరా పండగ వాతావరణం నెలకొంది. గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామాలలో ప్రత్యేక అధికారులు పాల్గొని పరిస్థితులు సమీక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఊరూర చెరువుల పండుగ ఉత్సవాలు

**ఘనంగా బోనాల బతుకమ్మల ఊరేగింపు**

**ఉత్సవాలలో పాల్గొన్న నాస్కాబ్ చైర్మన్**

**కొండూరు రవీందర్‌రావు**

*తంభీరావుపేట, ప్రభాతనార్త:*



తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఊరూర చెరువుల పండుగ ఉత్సవాలు గురు వారం గంభీరావుపేట మండలంలోని పలు గ్రామాలలో ఘనంగా జరిగాయి. చెరువుల పండుగను పురస్కరించుకుని గ్రామగ్రామాన మహిళలు బోనాలు, బతుకమ్మల ఊరేగింపు నిర్వహించారు. పలు గ్రామాలలోని చెరువుల వద్ద గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. పలు గ్రామాలో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. చెరువుల పండుగ ఉత్సవాలలో నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు పాల్గొని చెరువుల వద్ద పూజలు నిర్వహించారు. పలు చెరువుల వద్ద భోజనాలు ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన ఉత్సవాలలో గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు, వివిద గ్రామాలలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామిగౌడ్, సురేందర్‌రెడ్డి, కొమిరిశెట్టి లక్ష్మన్‌లతో పాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు, అంగన్‌వాడి టీచర్లు, ఆశావర్కర్లు, ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా ఊరూరా చెరువుల పండుగ

*గుండాల ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఊరూర చెరువుల పండుగ కార్యక్రమము నిర్వహించారు. మండలంఓలని సుద్దాల, తుర్కలశాపురం, గుండాల, పెద్ద పడిశాల, వస్తా కొండూరు, గంగాపురం, మరిపడగ, అంబాల తదితర గ్రామాల్లో కట్ట మైసమ్మ దేవతలకు పండగ వాతావరణంలో బోనాలు తీసుకెళ్లి మొక్కలు సమర్పించుకున్నారు. వానదేవుడు కరుణించి సకాలంలో వర్షాలు కురావాలని కోరుకుంటూ ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జి.శ్రీనివాస్, జడ్పి మాజీ వైస్ చైర్మన్ గడ్డమీది పాండరీ, సర్పంచ్ లుగూడ ఉపేంద్ర రవీందర్ గౌడ్, దార సైదులు, చిందం వరలక్ష్మి ప్రకాష్, బాశిరెడ్డి, ఎంపీటీసీలు కుంచాల సుశీల అంజిరెడ్డి, పొన్నాగాని మహేష్, దంతురి శ్రీనివాస్ గౌడ్, బద్దుల ఎల్లయ్య, గూడ నర్సయ్య, ఎర్ర సమేల్, దొంతి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# రాష్ట్రంలో అస్తవ్యస్తంగా చెరువులు

**అనేక ప్రాంతాలలో చెరువు
కట్టలు నిర్మించాల్సి ఉంది.
ఏం సాధించారని దశాబ్ది
ఉత్సవాలు....?
రోళ్లవాగులో I టిఎంసి నీరు నిల్వ
చేసే వరకు
ఓటు అడిగే నైతిక హక్కు లేదు.
జగిత్యాల చక్కెర కర్మాగారం
తెరిపించడం ప్రభుత్వ బాధ్యత
కాదా..?
చక్కెర కర్మాగారం
తెరిపించకుండ కెటిఆర్
జగిత్యాలలో అడుగు పెట్టవద్దు
కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ
జీవన్‌రెడ్డి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో అస్తవ్యస్తంగా చెరువులు ఉన్నాయని చెరువు కట్టలు నిర్మించక నీరు వృధా అవుతుందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొ న్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దశాబ్ది ఉత్స వాలను పురస్కరించుకొని సమా వేశాలు నిర్వహిస్తూ, చెరువులు,కుంటల వద్ద విందు ఏర్పాటు చేయడం ఆశ్చర్యం.మిషన్ కాకతీయ ఎనిమిదేళ్ల క్రితం చేపట్టారు.అప్పటి నుండి ఇప్పటి వరకు ఎటువంటి మరమ్మత్తులు చేపట్టలేదు.చెరువుల్లో గుర్రపు డెక్క,విష పూరితమైన పాల సముద్రపు మొక్కలతో చెరువుల్లో నీటిని పశువులు కూడా నీరు తాగలేని పరిస్థితి నెలకొందని అన్నారు.మోతె చెరువు రెండేళ్లలో రెండు సార్లు తెగిపోయిందని,2021లో తెగడంతో తాత్కాలిక పనులు చేయడంతో మళ్లీ తెగిందని, మరమత్తుల కోసం ఏ నిధులు మంజూరు చేయలేదని అన్నారు. రోళ్లవాగు, సూరమ్మ చెరువు,సదర్ మట్ ప్రాజెక్టుల అడుగు ముందుకు పడడం లేదని అన్నారు.రూ.60 కోట్ల అంచనాతో రోళ్లవాగును 0.25 నుండి 1 టిఎంసి చేయాలని 2015లో ప్రారంభించారు.ఇంత వరకు రోళ్లవాగు పెంపుతో ముంపుకు గురయ్యే 1000 ఎకరాల అటవీ భూములకు ప్రత్యామ్నాయంగా భూముల కేటాయింపు కొలిక్కి రాలేదని అన్నారు.సీతారాం ప్రాజెక్టు కోసం జగిత్యాల భూములు అప్పగించడంపై కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారని గుర్తు చేశారు.జగిత్యాల జిల్లా భూములు ఖమ్మం సీతారాం ప్రాజెక్టుకు అప్పగించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.2018కి ముందు సూరమ్మ చెరువు హరీష్‌రావు ప్రారంభించినా ఇంత వరకు పూర్తి కాలేదని అన్నారు.ధాన్యం సేకరణ మొదట్లో సంచికి రెండు కిలోలు అదనవు తూకం క్వింటాలుకు రూ.100 రైతులు నష్టపోతున్నారన్నారు.రాష్ట్రంలో ప్రతి రైతు ఎకరానికి రూ.2 వేలు దగా చేయబడ్డారు. అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహ రిస్తున్నారన్నారు.విందుల కోసం ఊరికి రూ.25-30 వేలు ఇవ్వడం ఏమిటని,ముందు ధాన్యం సేకరణ బిల్లు చెల్లింపులు చేయాలని అన్నారు.ఇంత వరకు రుణమాఫీ చేయలేదని,కేవలం 35 వేలు మాత్రమే మాఫీ చేశారని అన్నారు.రాష్ట్రం రైతాంగాన్ని మోసం చేస్తుంటే కేంద్రం మద్దతు ధర కల్పించ డంలో వివక్ష చూపిం దన్నారు. కాంగ్రెస్ అధికారం లోకి వస్తే వరికి, మొక్క జొన్నకు రూ.2500 క్వింటాళ్లకు చేస్తా మని హామీ ఇచ్చారు. రోళ్లవాగు, ఆరగుండాల ప్రాజెక్టు తెగి కోట్లాది మత్స్య సంపద నీటి పాలైం దని అన్నారు.అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోలేదని, మత్స్య కారులను ఆదుకో లేదని, సిఎం కెసిఆర్‌కు,జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసినా స్పందన లేదని జీవన్‌రెడ్డి అన్నారు.చెరువులు కుంటల మీద హక్కులు కల్పించింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు.పంట నష్టపోయిన వారికి ఎకరానికి రూ.10 వేలు ఇస్తామని కెసిఆర్ చెప్పారని,ఇంత వరకు ఒక్కరికి కూడా అందలేదని అన్నారు. రోళ్లవాగులో 1 టిఎంసి నీరు నిల్వ చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఓటు అడిగే నైతిక హక్కులేదని అన్నారు.జగిత్యాల జిల్లాలో చక్కెర కర్మాగారాన్ని తెరిపించిన తర్వాత మాత్రమే మంత్రి కెటిఆర్ అడుగు పెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, పిసిసి కార్యదర్శి బండ శంకర్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేందర్‌రెడ్డి,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య,మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మన్సూర్, పూర్ణ చందర్‌రెడ్డి గుండా మధు, మామిడాల మహిపాల్, రాజేష్, కిషోర్,బండారి మధు,పాల్గొన్నారు.

## నవదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ గోవింద్‌పల్లిలో నవదుర్గ నగర్‌లో నవదుర్గ అమ్మవారి పీఠం స్థాపన శోభయాత్ర కార్యక్రమం మార్కాండేయ ఆలయం వద్ద పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్.అనంతరం గోవింద్‌పల్లి నవదుర్గ ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.20 లక్షల ప్రొసిడింగ్ కాపీని నవదుర్గ సేవా సమితి సభ్యులకు మార్కాండేయ ఆలయంలో అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో నవదుర్గ సేవా సమితి సభ్యులు,పద్మశాలి పాల్గొన్నారు.

## బతుకమ్మ,బోనాలతో ఊరూరా చెరువుల పండుగ

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో ఊరూరా చెరువుల పండుగ ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో డప్పు చప్పుళ్ల మధ్య అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు బోనాలు తీసి,బతుకమ్మలు పేర్చి ఊరూరా చెరువుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.నాడు ఎండిపోయిన చెరువులు,నేడు నిండు కుండల్లా చెరువులున్నాయని,నాటి పాలకుల నిర్లక్ష్యంతో గొలుసుకట్టు వ్యవస్థ చిన్నాభిన్నమయ్యిందని,నేడు సిఎం కెసిఆర్ చేపట్టిన మిషన్ కాకతీయతో చెరువుల పునర్జీవం పొందిందని,మిషన్ కాకతీయ దేశంలో ఆదర్శంగా నిలిచిందని పలువురు నాయకులు పేర్కొంటున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాగం శంకరయ్య,ఎంపిటిసి సింగిరెడ్డి మధుకర్‌రెడ్డి,ఉపసర్పంచ్ ఒడ్నాల అంజయ్య,టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర తిరుపతిగౌడ్,వార్డు మెంబర్లు,మహిళలు,పిల్లలు,ప్రజలు పాల్గొన్నారు.

## అనారోగ్య కారణాలతో యువతి ఆత్మహత్య

గొల్లపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని దమ్మన్నపేటకు చెందిన జంగిలి



మానస కొద్ది రోజుల నుండి కడుపునొప్పి,పిడ్స్ కారణాలతో బాధపడుతోంది.కాగా బుధవారం సాయంత్రం బావిలో దూకి ఆత్మహత్య చేసుకొని మృతి చెందిందని తండ్రి మల్లేషం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గొల్లపల్లి ఎస్సై దత్తాద్రి తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి మంత్రి కొప్పుల అండ

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం దట్నూర్ గ్రామానికి చెందిన బెక్కం రాజేశ్వరి-కీ.శే.రాజయ్య రెక్కాడితే డొక్కాడని పరిస్థితుల్లో ఉన్న నిరుపేద కుటుంబం అయినందున వారి పరిస్థితి గురించి స్థానిక నాయకులు తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ దృష్టికి తీసుకెళ్లగా వారు తక్షణమే స్పందించి వారి కుమార్తె బెక్కం అంజలి వివాహానికి రూ.10 వేలు ఆర్థిక సహకారం అందించడం జరిగింది.వారి యొక్క కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు గోస్కుల జలేందర్,ఎంపిసి చైర్మన్ కాంపెల్లి హన్మండ్లు,ప్యాక్స్ చైర్మన్ గండె వెంకట మాధవరావు,గ్రామ సర్పంచ్ ఆకుల పావనినగేష్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొల్లం రమేష్,ఉపసర్పంచ్ మీసాల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతలతోనే ప్రజా సంక్షేమం

-- ప్రభుత్వ విప్

వీణవంక, ప్రభాత వార్త:



గ్రామ దేవతలతోనే ప్రజా సంక్షేమం ఉంటుందని ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవానికి గురువారం విప్ పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అతిథిగా హజరై గ్రామ దేవతలను దర్శించుకున్నారు. పూర్వ కాలం నుండి భూ లక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి, దుర్గమ్మ, గ్రామ దేవతలతోనే ప్రజా రక్షణ ఉంటుందని ప్రజా విశ్వాసం నడుస్తుందని ప్రజా సంక్షేమం వర్ధిల్లుతుందని అన్నారు.

**-- బొడ్రాయి కి లక్షా విరాళం అందించిన ఎంపిపి....**


మల్లారెడ్డి బొడ్రాయి ప్రతిష్టకు ఆ గ్రామ ఎంపిటిసి, ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి లక్షా విరాళాన్ని గ్రామ సర్పంచ్ మ్యాకల ఎల్లారెడ్డి కి ప్రజల సమక్షంలో అందజేశారు.ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, సర్పంచ్ ఎల్లారెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవ రెడ్డి, ఉప సర్పంచ్ బిక్షపతి, మాజీ సర్పంచులు నంది వసంత సమ్మిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డితో పాటు గ్రామ ఉత్సవ కమిటి సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గంగాధర్ బిఆర్ఎస్‌లో చేరిక

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

నిత్య జనగణమనతో ప్రజలను జాతీయ పండుగకు దగ్గర చేసేందుకు కృషి చేస్తున్న ఉత్తురి గంగాధర్ టీం గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు.నిత్య జనగణమనతో జగిత్యాల ప్రజలకు జాతీయ భావాన్ని పెంచేందుకు వీరు కృషి చేస్తున్నారు.వీరు గతంలో కాంగ్రెస్ పార్టీని నమ్మినా ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ తెలంగాణకు దిక్కని దీనితోనే ప్రజలకు మేలని భావించిన గంగాధర్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఒక్క సారిగా గంగాధర్ బిఆర్ఎస్‌లో చేరడంతో కాంగ్రెస్‌తో సహా బిజెపి పార్టీలో చర్చ మొదలైంది.జాతీయ భావాన్ని ప్రజల్లో పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్న యు.గంగాధర్ లక్ష్యం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్య మవుతుందని గంగాధర్ భావిస్తున్నట్లు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.





మెటుపల్లి వార్త


# రైతులకు వడ్ల పైసలిచ్చేందుకు నిధులుండవా?

**దశాబ్ది ఉత్సవాలకు నిధులు సమకూర్చవచ్చు**

**-రాష్ట ప్రభుత్వ తీరుపై రైతన్నల ఆగ్రహం**

మల్లాపూర్ - ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి నిధులుంటాయి కానీ రైతులు ఆరుగాలం కష్టించి పండించిన వడ్లను కొనేందుకు, కొన్న వడ్లకు రైతులకు ఇచ్చేందుకు ప్రభుత్వానికి నిధులు సమకూరవ అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మల్లాపూర్ మండలంలోని కొత్తదాంరాజ్‌పల్లి గ్రామంలో కడుపు కాలి రైతులు గురువారం రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈమేరకు వారు మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోలు చేసిన వడ్ల పైసలు రైతులకు ఇచ్చేందుకు ప్రభుత్వం దగ్గర నిధులుండవు కానీ సంబురాలు జరిపేందుకు పైసలుంటాయా అంటూ ప్రశ్నించారు. రైతులు వడ్ల పైసలు రాక జీవితాలు ఆగమగ మవుతుంటే....వడ్ల పైసలు రెండు రోజుల్లో రెండు రోజుల్లో పడుతాయని ఆధికారలు చెబుతూన్న ఫలితం మాత్రం శూన్యంగానే ఉందని రైతుల పరిస్థితి దారుణంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణాలో గడిచిన మూడు, నాలుగు



సం.లుగా వడ్ల సీజన్‌లో రైస్ మిల్లర్ల దోపిడి ఆరికట్టాలని రాష్ట్రంలోని రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్న నిరసనలు వ్యక్తం చేస్తూన్న ప్రభుత్వం నిమ్మకు నీరేత్తిన్నట్లుగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఒకవైపు మిల్లర్ల దోపిడి, మరోవైపు అమ్మిన వడ్ల పైసలు రాక రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారాని రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూనే రైతులను మోసం చేస్తున్నారాని మళ్ళీ పంటలు వేయాడానికి సమయం సమీపిస్తుండడంతో రైతులలో మాత్రం ఆందోళన మోదలైందని తెలిపారు. పంటల పెట్టుబడికి, విత్తనాలకి., ఎరువులకి చెల్లించడానికి డబ్బులు లేక రైతులు లబోది బోమంటు న్నారాని ఒ వైపు ఋణ మాఫీ కాక క్రాప్‌లోన్ రెన్యూవల్ చేయలేక పోతున్నారు. వారం రోజుల్లో పాఠశాలు ప్రారంభ మవుతున్న తరుణంలో పిల్లల చదువులకు డబ్బులు లేక దిగులు పడుతున్నట్లు తెలిపారు. కాగా ధర్నా స్థలానికి తహసీల్దార్ రవీంధర్, ఎస్సై నవీన్‌కుమర్‌లు చేరుకుని రైతుల సమస్యలు అడిగి తెలుసుకుని రైతులకు వచ్చే మంగళవారం వరకు తమ ఖాతాల్లోకి వడ్ల డబ్బులు జమ అవుతాయాని తెలుపగా...రైతులు ధర్నా విరమించారు. కొత్తదాంరాజ్‌పల్లి గ్రామంలో రైతులు చేపట్టిన ధర్నాలో భాగంగా నారాయణరెడ్డి అనే రైతు పురుగులమందు డబ్బాతో గ్రామంలోని స్వాగత తోరణం పైకి ఎక్కి నిరసన చేపట్టాడు. ప్రభుత్వం



దగ్గర ఉత్సవాలకు నిధులుంటాయి కానీ రైతులకు వడ్ల పైసలు ఇచ్చేందుకు నిధులండవా...అని ప్రశ్నించాడు. పంటల పెట్టుబడికి, విత్తనాలకి, ఎరువులకి చెల్లించ డానికి డబ్బులు లేక రైతులు ఆవేదనకు గురవుతున్నారాని తెలిపాడు.

## కండీషన్ వాహనాలు మాత్రమే పాఠశాలలకు ఉపయోగించాలి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రైవేట్ పాఠశాల యాజ మాన్యాలు కండీషన్ వాహనాలను మాత్రమే ఉపయోగించాలని వాహన వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఆర్టీఎ రంజిత్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మెట్‌పల్లి డివిజన్‌లోని మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీం పట్నం మండలాలలో పాఠశాలలకు చెందిన ప్రతి వాహానం కండిషన్‌లో ఉండాలని వాహనానికి హారన్, హెడ్‌లైట్స్, ఇండికేటర్, కూర్చునే సీట్లు, సైడ్ మిర్రర్స్, ఎమర్జెన్సీ ఎక్జిట్, క్లోజ్‌డ్ డోర్స్ మొదలగునవి 4 సైడ్ నెంబర్ ప్లేట్స్‌తో సహ కండిషన్‌లో ఉండాలన్నారు. ప్రతి ఒక్క పాఠశాల వాహనం డ్రైవర్ వయస్సు 50సం.లకు మించి ఉండరాదన్నారు. ప్రతి బస్సుకి ఒక అటెండర్ తప్పనిసరిఆ ఉండాలని, బస్సు ఎక్కినప్పుడు, దిగినప్పుడు, రోడ్డు దాటినప్పుడు బస్సు ముందుకు, వెనకకు ప్రయాణించినప్పుడు డ్రైవర్‌కి అటెండర్ సూచనలు, సహకారం అందించాలన్నారు. ఇప్పటివరకు సామర్థ్య పరీక్షలో 8బస్సులను తొలగించినట్లు తెలిపారు. ఎమర్జెన్సీ డోర్ యందు గ్రీజ్ పూయాలని, ప్రతి బస్సును పూర్తి స్థాయిలో రిపేర్లు చేయించుకుని రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ టాక్స్ పత్రం, ఇన్సూరెన్స్ పత్రం, పోల్యూషన్ పత్రం, డ్రైవర్ లైసెన్స్‌లతో రావాల్సిందిగా తెలిపారు. గత 2సంల కాలంలో ఎలాంటి చిన్నతప్పిదం లేకుండా జాగ్రత్తగా వాహనాలను నడిపించిన ప్రతి డ్రైవర్‌కు, జాగ్రత్తలు తీసుకున్న పాఠశాల యాజమాన్యంకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలి

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలని మెట్‌పల్లి ఆర్డీఓ వినోద్‌కుమార్ తెలిపారు. గురువారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మెట్‌పల్లి ఆర్డీఓ వినోద్‌కుమార్ మండలంలోని సమస్త బూత్ లెవల్ ఆధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ఆర్డీఓ మాట్లాడుతూ ఓటరు జాబితాలో నూతన ఓటరు నమోదు, సవరణలు, తొలగింపులు చేయాలని ఇంటింటికి వెళ్ళి వివరాలు సేకరించి ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ కె.పద్మ, ఆర్ఐ రమేష్, గంగాధర్, రెవెన్యూ సిబ్బంది, బిఎల్ఓలు పాల్గొన్నారు.

## ఘనంగా ఊరూరా చెరువుల పండుగ

వీణవంక, ప్రభాత వార్త:



తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా గురువారం వీణవంక మండల కేంద్రంతో మండలం లోని 26 గ్రామా ల్లో చెరువుల పండు గలో భాగంగా ఆయా గ్రామాల్లోని మహిళలు, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో బోనాలతో ఊరేగింపు వెళ్ళి చెరువు కట్టల పై మైసమ్మ కు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా చెరువుల బతుకమ్మ ఆటపాటలతో పండుగా వాతావరణం నెలకొంది. కాగ దేశాయిపల్లి గ్రామంలో జరిగిన చెరువు పండుగలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, మండలంలోని జడ్‌పిటిసి వనమాల సాధవ రెడ్డి, స్వగ్రామంలో ఎలాబాకలో హజరైన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, మహిళ సంఘాలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మల్లాపూర్‌లో ఘనంగా చెరువుల పండుగ


మల్లాపూర్ - ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపు మేరకు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదేశాల మేరకు మల్లాపూర్ మండల కేంద్రంలో జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో చెరువు కట్ట మైసమ్మ పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకల్లో గ్రామస్థులు ఆధిక సంఖ్యలో పాల్గొనగా భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మండలాద్యక్షుడు, ఎంపిటిసి ఆకుతోట రాజేష్, ఎంపిఒ జగదీష్, ఈవో భూమేష్, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బండి లింగాస్వామి గౌడ్, గంగపుత్ర సంఘ సభ్యులు, బిఆర్ఎస్ పారీట నాయకులు పాల్గొన్నారు.

## చెరువుల పండుగలో బతుకమ్మ, బోనాల సందడి

మల్యాల, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా గురువారం మల్యాల మండల ంలో చెరువుల వద్ద పండుగ ఘనంగా నిర్వహించారు. మల్యాల మండల కేంద్రంతో పాటు ముత్య ంపేట, మ్యాడంపల్లి, ఓబులాపూర్, తక్కల్లపల్లి, బలవంతపూర్ తదితర గ్రామాల్లో చెరువుల పండుగ పురస్కరించుకుని మహిళలు బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. అంతేకాకుండా గంగమ్మ గుడిల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్యాల తహశీల్ధార్ డి. సుజాత, మేడంపల్లెలో జరిగిన కార్యక్రమంలో బతుకమ్మ ఆట పాట కార్యక్రమంలో పాల్గొన్నారు. మల్యాల చెరువు వద్ద జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ సుదర్శన్, ఇరిగేషన్ డిఈ తిరుపతి, పంచాయతీ ఈవో రవీందర్, ఓబులాపూర్ లో సర్పంచ్ పొన్నం సరోజ మల్లేశం, బల్వంతపూర్‌లో సింగిల్ విండో చైర్మన్ రామ్‌లింగారెడ్డి, ఎస్ఐ అశోక్, ముత్యంపేటలో సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, ఎంపిడివో వెంకటేష్, ఉప సర్పంచ్ త్రినాథ్, తక్కలపల్లిలో సర్పంచ్ కుమారస్వామి, మేడంపల్లిలో సర్పంచ్ రౌతు గంగ మహేశ్వరి రవి వర్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా సంఘాలు, చెరువుల వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## నితిన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్‌లు అందజేత

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని 18వ వార్డులో పేద ముస్లిం మహిళలు ఫసియాబేగం, సానియాలకు నితిన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మెన్, మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ గురువారం కుట్టుమిషన్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు చైర్‌పర్సన్ రాణవేణి సుజాతకు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మీనా సుఖేందర్‌గౌడ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఊరూర చెరువుల పండుగ

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ఆవరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి



కెసిఆర్ పిలుపు మేరకు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదేశాల మేరకు మెట్‌పల్లి డివిజన్‌లోని మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లోని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, ఆధికారులు ఊరూర చెరువుల పండగను గురవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో ఉత్సవాల ఏర్పాటు ఘనంగా నిర్వహించారు. కాగా మహిళలు బతుకమ్మలు, బోనాలను సిద్ధం చేసుకుని కట్ట మైసమ్మకు డప్పు చప్పుల్లతో ఊరేగింపుగా గంగపుత్రులు గొల్లలతో బయల్దేరి వెళ్ళారు. ఆయా గ్రామాల్లోని పలు ప్రధాన కూడళ్ళల్లో పోతురాజుల విన్యాసాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. అనంతరం చెరువు గట్టుపై మైసమ్మకు ఒక్కపొద్దుతో ప్రత్యేక నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సహఫంక్తి బోజనాలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఆయా మండలాల ప్రత్యేక అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఎంపిపిలు, సహకారం సంఘాల చైర్మెన్‌లు, మండాలాధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్రంలో మత్స్య రంగానికి ఊపిరి

**- జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ**

**- ఘనంగా ఫిష్ ఫుడ్ ఫెస్టివల్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



తెలంగాణ ఏర్పడిన నాటి నుండి మత్స్య రంగాన్నికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు.తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మత్స్య శాఖ అధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో రైతుబజార్‌లో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మత్స్య రంగానికి ఊపిరి పోసిన ఘనత సిఎం కేసిఆర్ దేనని అన్నారు.మత్స్య రంగం పెంపోందడం వల్ల ఎంతో మంది కుటుంబాలకు ఉపాధి లభించిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా అన్ని జలాశయాలు, చెరువలు నిండు కుండల ఉండడం వల్ల మత్స్య సంపదను పెంపోందించుకోవడం జరిగిందన్నారు. మత్స్య రంగం అభివృద్ధికి వెయ్యి కోట్లు ఖర్చు చేసిందన్నారు. నిరుద్యోగ మహిళలకు ప్రత్యేకంగా 150 మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్లెటు సరఫరా చేసి మెగ ప్రాజెక్టును అమలు చేసిన మెదటి రాష్ట్రం



తెలంగాణ రాష్ట్రం అని అన్నారు.600 మందికి మహిళలకు సాధికారత కల్పించుటకు ఉత్పత్తి శిక్షణ అందించడం జరిగిందన్నారు. జిల్లాలో అక్వా హబ్ కోసం ప్రణాళికలు చేయబడినవి అన్నారు.దీని వల్ల 1లక్ష 24వేల టన్నుల చేపల ఉత్పత్తితో 5000 మందికి ప్రత్యక్ష ఉపాధిని కల్పించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్‌టైల్స్ కార్పోరేషన్ చైర్మన్ గూడురి ప్రవిణ్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అకునూరి శంకరయ్య, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ఎంపిపి పడిగేల మానస, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సెస్‌లో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా

**సెస్ చైర్మన్ చిక్కల రామారావు**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సెస్ పరధిలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందని సెస్ చైర్మన్ చిక్కల రామారావు అన్నారు.సహకార విద్యుత్ సరఫరా సంఘం 49వ మహాసభలను గురువారం పద్మనాయక మండపంలో సెస్ చైర్మన్ చిక్కల రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సెస్ చైర్మన్ మాట్లాడుతూ వ్యవసాయ రంగన్నికి మెరుగైన విద్యుత్‌తో పాటు 24 గంటల కరెంట్ అందించడం జరుగుతుందని అన్నారు.సహకార విద్యుత్ సంస్థను పాలకవర్గం లాబాల బాటలో తీసుకోవడానికి కఠినమైన తీర్మాణాలను చేయడం జరిగిందన్నారు.బకాయిలను వెంటనే చెల్లించి సంస్థ తోడ్పాటుకు సహకారించాలని అన్నారు.బకాయిలు 2 నెలల మించి ఉంటే విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని అన్నారు.కొత్త సిబ్బందిని ఏర్పాటు తీర్మాణం చేయడం జరిగిందన్నారు. గ్రామలలో విద్యుత్ సమస్యలకు టోల్ ఫ్రీ నెంబర్ గోడపై రాయిచడం జరుగుతుందని అన్నారు.డిఎస్ఎమ్ ప్రమాణాలు పాటించకుండా కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌లు జారి చేయరాదని అన్నారు.సహకార విద్యుత్ సంస్థ 52 సంవత్సరాలు పూర్తి చేసుకొని 53 సంవత్సరాలు వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడం జరుగుతుందని అన్నారు.పట్టణ ప్రగతి,పల్లె ప్రగతి ద్వారా నూతన స్థంభలు, పాత స్థంభలను తీసి వెసి కొత్త స్థంభలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పవర్‌లుం కుటీర పరిశ్రమ సర్వీసులు 5681 అందించడం జరుగుతుందని అన్నారు .ప్రత్యక్షంగా పరోక్షంగా నేత కుటుంబాలకు కార్మికులకు చేయుత అందించడం జరుగుతుందని అన్నారు. సెస్ ప్రాతినిద్య సభ్యులకు ,వినియోగదారులకు సహకార సంస్థ ద్వారా సేవలు అందిచడం జరుగుతుందని అన్నారు.రాన్నున రోజుల్లో సెస్ మరింత అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ ఎండి రామకృష్ణ, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి,డైరెక్టర్లు రమాదేవి,దార్నం లక్ష్మీనారయణ, రవీందర్ రెడ్డి, నారాయణరావు, అంజిరెడ్డి, కృష్ణహరి, మల్లేశం, శ్రీనివాస్ రావు, గంగరాం, ఉమ, హరిచరణ్, అకుల దేవరాజం, సుధాకర్ , రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమానికి నిరంతరం కృషి

**- ఎమ్మెల్యే చెన్నమనేని**

చందుర్తి, ప్రభాతవార్త :



గ్రామంలోని అభివృద్ధి, సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామంలో 12 లక్షల రూపాయలతో సీజీఎఫ నిధులతో నిర్మించే గంగమ్మ ఆలయానికి గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కట్టలింగంపేట గ్రామంలో 32 లక్షలతో దేవాలయాలు, 42 లక్షలతో గురునాథం చెరువును అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తే ఏమి వచ్చిందంటే ఒక్క కట్టలింగంపేట గ్రామానికే దేవాలయాల అభివృద్ధి కోసం 32 లక్షలు వచ్చాయంటే తెలంగాణ వస్తే ఏమి వచ్చిందో అర్థం అవుతుందన్నారు. మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాల్లోకి అడుగుపెడుతున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలు జరుపుకుంటున్న సందర్భంలో చెరువుల పండుగ జరుపుకుంటున్నామని ఒక్క కట్టలింగంపేటలోని గురునాథం చెరువును అభివృద్ధి కోసం 42 లక్షలు మంజూరు చేసుకొని మిషన్ కాకతీయ ద్వారా అద్భుతంగా తీర్చిదిద్దుకున్నామని ఇలాంటి వేసవికాలంలో మన చెరువులు నిండుకుండలా మారిపోయాయంటే ముఖ్యమంత్రి కేసీఆర్ దూర దృష్టికి నిదర్శనం అన్నారు. 1999లో ఎర్ర చెరువు పటేల్ చెరువు రెండింటిని కలిపి పెద్ద చెరువుగా చేయడం కోసం జర్మనీ నుండి ఒక కోటి రూపాయలు తీసుకొని వచ్చి మొత్తం 2 మాసాల్లో పూర్తి చేస్తే ఇప్పుడు కాలువ వచ్చి అన్ని చెరువులు అనుసంధానం చేసుకొని చెరువులు అన్ని నింపుకున్నామన్నారు. వేములవాడ గుడి చెరువు 164 ఎకరాల చెరువు ఎప్పటికీ ఎండిపోదని శాశ్వతంగా పరిష్కారం చేసుకున్నామని రాజరాజేశ్వరి జలాశయం నుండి మన గుడి చెరువుకు 16 కోట్లతో లిఫ్ట్ వేసుకున్నాం. తద్వారా గుడి చెరువు ఎండిపోయే పరిస్థితి ఎప్పటికీ ఉండదన్నారు. ఒకప్పుడు నాట్లు వేద్దామంటే నీళ్లు లేని పరిస్థితి నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మన ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో గొప్పగా నీట సంపదను పెంచుకొని ఇప్పుడు వడ్లు ఆరబోద్దామంటే జాగలేని పరిస్థితి ఏర్పడిందంటే 9 సంవత్సరాలలో ఎంత అభివృద్ధి చెందిందో తెలుస్తుందన్నారు. రానున్న కాలంలో బిసి బంధు కింద 1 లక్ష రూపాయలు ఇచ్చే కార్యక్రమం రాబోతుందని అర్హులైన వారికి విడతల వారీగా అందరికీ ఆర్థికసాయం చేస్తామన్నారు. అలాగే దళితబంధు మొదటి విడతలో 100 యూనిట్లు పారదర్శకంగా మంజూరు చేసామని రెండవ విడతలో 1100 యూనిట్లు రాబోతున్నాయని అర్హులైన వారికి పారదర్శకంగా అందిస్తామన్నారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఎవరి స్థలంలో వారు ఇండ్లు కట్టుకుంటే వారికే 3 లక్షలు ఇచ్చే కార్యక్రమం కూడా వచ్చే 2 మాసాల్లో ప్రారంభం కాబోతుందన్నారు. ఈ సందర్భంగా మహిళల బతుకమ్మ ఆటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సర్పంచి ఏనుగుల జమున శ్రీనివాస్, ఎంపిటిసి బైరగోని లావణ్య, రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, వేములవాడ కౌన్సిలర్ యాచమనేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా మూడవరోజు స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మంగళ, బుధవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, సర్పంచి చిలుక అంజిబాబు, ఎంపిడివో రవీందర్, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, నాయకులు అనిల్‌రావు, నక్క బాబు, వెంకట్‌రెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.




# కరకట్ట నిర్మించి కాలని వాసులను కాపాడాలి

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ముష్టిపల్లి రాజీవ్‌నగర్ కాలని వాసులకు అన్యాయం చేస్తే ఊరుకోం అని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అన్నారు. గురువారం రాజీవ్‌నగర్ లో 150 ఇండ్లను మున్సిపల్ అధికారులు కుల్చివేయడానికి రెడ్ మార్క్ ఇచ్చిన ఇండ్లను పట్టణ కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు సంగీతం శ్రీనివాస్ పరిశీలించారు. ఈసందర్భంగా సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఇంటి స్థలం పట్టాలను ఇవ్వడం జరిగిందన్నారు. చెరువలో నీరు రావడంతో వీరిని కాలి చేయాలని రెడ్‌మార్క్‌ను ఇచ్చి కాలి చేయాలని అనడం సరికాదని వీరి సమస్యను పరిష్కరించాలని అన్నారు. కాలని వాసులకు కరకట్ట నిర్మించి వారికి శ్వాశాత పరిష్కరం చూపాలని డిమాండ్ చేశారు. వీరు ఇక్కడి కాలి చేయడం జరుగతే అత్మహత్యలు చేసుకోవడానికి సిద్ధం అని అన్నారు. ప్రభుత్వం స్పందించి సమస్యను త్వరగా పరిష్కరించాలని అన్నారు. రాబోయె వర్షం కాలం వరకు వీరి సమస్యను పరిష్కరించాలని అన్నారు. 2022 వరకు ప్రభుత్వం అదాయం కొసం గరిపట్టిలు వసూలు చేయడం జరిగిందన్నారు. గతంలో అధికారులు కరకట్ట నిర్మించడం జరుగుతుందని కందకం తీయడం జరిగిందన్నారు. కాలనిలో మౌళిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

# తీరిన రైతన్నల కష్టాలు

**-బొడగుట్ట రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్**

గంభీరావుపేట, ప్రభాతనార్త:



రైతన్నల కష్టాలు తీరనున్నాయి. గంభీరావుపేట మండల కేంద్రంలోని బొడగుట్ట రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు గురువారం ప్రారంభించారు. మానేరు తీరాన వ్యవసాయక్షేత్రాలు ఉండి ఈ ప్రాంత రైతులు వ్యయసాయ పనులకు వెళ్లడానికి పలు అవస్థలు పడుతుండేవారు. దారిపొడువున గుంతలు పడి ద్విచక్రవాహ నాలు, ట్రాక్టర్లు వెళ్లడానికి వీలు లేకుండా వుండి వర్షాకాలంలో పలు ఇబ్బందు ఎదురవుతున్నాయని, రోడ్డు బాగు చేయాలని ప్రాంత రైతులు గ్రామ సర్పంచ్‌కు విజ్ఞప్తిచేశారు. తక్షణం స్పందించిన సర్పంచ్ రోడ్డు వెంబడి మొరంపొసి దారిపొడువున తాత్కలిక మరామత్తులు చేశారు. దీంతో రైతుల కష్టాలు తీరగా, రోడ్డు మరామత్తు పనులు చేపట్టిన సర్పంచ్‌కు ఈ సందర్భంగా పలువురు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఇంచార్జ్ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, వెంకటియాదవ్, కోట లింగం, అభిలాష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## నర్మాలలో ఫిష్‌పుడ్ ఫెస్టివల్ ప్రారంభం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో ఫిష్ పుడ్ ఫెస్టివల్‌ను నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు గురువారం ప్రారంభించారు. గ్రామం నుండి బోనాలు, బతుకమ్మలతో నర్మాల ఎగువ మానేరు వరకు ఊరేగింపుగా తరలివెళ్లారు. అనంతరం ఎగువ మానేరు కట్ట మైసమ్మ వద్ద ఫిష్ పుడ్‌ఫెస్టివల్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడబోయిన రాజు, ఎంపీటీసీ బాలమణి, రైతుబందు సమితి మండలశాఖ అధ్యక్షులు రాజేందర్ , ఉప సర్పంచ్ పురం శోభారాణిలతో పాటు వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, ఆశావర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు, ఎఎన్ఎంలు తదితరులు పాలొన్నారు.

# సెస్‌లో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా

**- సెస్ చైర్మన్ చిక్కల రామారావు**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** సెస్ పరిధిలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందని సెస్ చైర్మన్ చిక్కల రామారావు అన్నారు.సహకార విద్యుత్ సరఫరా సంఘం 49వ మహాసభలను గురువారం పద్మనాయక మండపంలో సెస్ చైర్మన్ చిక్కల రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సెస్ చైర్మన్ మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్నికి మెరుగైన విద్యుత్‌తో పాటు 24 గంటల కరెంట్ అందించడం జరుగుతుందని అన్నారు.సహకార విద్యుత్ సంస్థను పాలకవర్గం లాభాల బాటలో తీసుకోవడానికి కఠినమైన తీర్మాణాలను చేయడం జరిగిందన్నారు. బకాయిలను వెంటనే చెల్లించి సంస్థ తోడ్పాటుకు సహకారించాలని అన్నారు.బకాయిలు 2 నెలల మించి ఉంటే విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని అన్నారు.కొత్త సిబ్బందిని ఏర్పాటు తీర్మాణం చేయడం జరిగిందన్నారు.గ్రామలలో విద్యుత్ సమస్యలకు టోల్ ఫ్రీ నెంబర్ గోడపై రాయించడం జరుగుతుందని అన్నారు.డిఎస్ఎమ్ ప్రమాణాలు పాటించకుండా కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌లు జారి చేయరాదని అన్నారు.సహకార విద్యుత్ సంస్థ 52 సంవత్సరాలు పూర్తి చేసుకొని 53 సంవత్సరాలు వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడం జరుగుతుందని అన్నారు.పట్టణ ప్రగతి,పల్లె ప్రగతి ద్వారా నూతన స్థంభలు, పాత స్థంభలను తీసి వెసి కొత్త స్థంభలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పవర్‌లుం కుటీర పరిశ్రమ సర్వీసులు 5681 అందించడం జరుగుతుందని అన్నారు .ప్రత్యక్షంగా పరోక్షంగా నేత కుటుంబాలకు కార్మికులకు చేయుత అందించడం జరుగుతుందని అన్నారు. సెస్ ప్రాతినిధ్య సభ్యులకు ,వినియోగదారులకు సహకార సంస్థ ద్వారా సేవలు అందించడ



జరుగుతుందని అన్నారు.రాన్నున రోజుల్లో సెస్ మరింత అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ ఎండి రామకృష్ణ, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి,డైరెక్టర్లు రమాదేవి,దార్నం లక్ష్మీనారయణ, రవీందర్ రెడ్డి, నారాయణరావు, అంజిరెడ్డి, కృష్ణహరి, మల్లేశం, శ్రీనివాస్ రావు, గంగారాం, ఉమ, హరిచరణ్, అకుల దేవరాజం, సుధాకర్ , రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల అవసరాల కోసం భద్రత ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం

**- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్**

**వీర్నపల్లి ప్రభాతవార్త :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ అధ్వర్యంలో వీర్నపల్లి,రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉచిత మోగ హెల్త్ క్యాంప్‌ను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజల సమస్యల అవసరాల కోసం భద్రత కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటాని అన్నారు.ప్రజలకు పోలీసు సేవలు మరింత దగ్గర అవ్వడానికి పోలీస్ ఉన్నది అన్నారు. రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం జరుగుతుందని అన్నారు.వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో మారుమూల ప్రాంతంలో నివసించే ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడు కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ వనిత తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన తపాల భీమా

**- రూ.10లక్షల భీమా చెక్కును అందజేత**

**- జిల్లా పోస్టల్ సూపరిండెంట్ శ్రీనివాసరావు**




**మానకొండూర్, ప్రభాతవార్త :** మృతుడి కుటుంబానికి తపాల ప్రమాదభీమా అండగా నిలిచింది. మృతుడి కుటుంబానికి రూ.10లక్షల ప్రమాదభీమా చెక్కును అందించినట్లు పోస్టల్ సూపరిటెండెంట్ శ్రీనివాసరావు తెలిపారు. మానకొండూర్ మండలం వెల్ది గ్రామానికి చెందిన మునిగల్ల రాజేశం(రాజు)అనే యువకుడు రూ.396లతో తపాల ప్రమాద భీమా చేసుకున్నాడు. మునిగల్ల రాజేశం(రాజు)3మాసాల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఇంటిపెద్ద మరణించడంతో ఆకుటుంబం దిక్కుతోచని స్థితిలో రోడ్డున పడిపోయింది. ఈ క్రమంలో తపాల ప్రమాదభీమా ఆకుటుంబానికి అండగా నిలిచింది. ఈ మేరకు బజాజ్ ఇన్సూరెన్స్ నుంచి మంజూరైన రూ.10లక్షల చెక్కును మృతుడి భార్య జ్యోతికి కరీంనగర్ పోస్టల్ సూపరిండెంట్ కె.శ్రీనివాసరావు గురువారం భీమా చెక్కును మృతుడి ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. కేవలం 396రూపాయలతో ప్రమాదభీమా చేసుకున్న వ్యక్తి మరణిస్తే ఆకుటుంబానికి రూ.10లక్షల చెక్కును అందించడం పట్ల బాధిత కుటుంబంతో పాటు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ రుద్రవరం లక్ష్మీసాయికుమార్ మాట్లాడుతూ గ్రామంలో 18నుండి 65సంవత్సరాలు కలిగిన ప్రతిఒక్కరు తపాల శాఖలో ప్రమాదభీమా చేసుకోవాలని, వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో నావంతుగా 10మందికి భీమా చేయిస్తానని, అంతేకాకుండా గ్రామంలో తపాల సేవలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతిఒక్కరు భీమా చేయించుకునేలా కృషి చేస్తానన్నారు. మృతుడు రాజేశం కుటుంబానికి అండగా నిలిచిన తపాల శాఖ, బజాజ్ ఇన్సూరెన్స్ అధికారులకు సర్పంచ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు బాబురావు, ఐపిపిబి తెలంగాణ చీఫ్ మేనేజర్ భాస్కర్‌నాయక్, బజాజ్ రిజినల్ మేనేజర్ వై.చంద్రశేఖర్, పోస్టల్ ఇన్‌స్పెక్టర్ చంద్రమోహన్, కరీంనగర్ ఐపీపీబి మేనేజర్ రాజేష్, రేవతి, మానకొండూర్ ఎస్పీఎం వీణశ్రీ, మెయిల్ ఓవర్ సీర్స్ దాది మల్లేశం, శేఖర్, బీపీఎం రామస్వామి, బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్లు రామస్వామి, రాజేందర్, శ్రీనివాసయ్య, శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, కొండాల్‌రెడ్డి, శ్రీవాణి, లక్ష్మీనరసయ్య, అనిల్, ఎల్లయ్య, పోస్టల్ సిబ్బంది, గ్రామస్తులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతు పక్షపాతి

**- 2014 నుండి నేటి వరకు ఖరీఫ్ కనీస మద్దతు ధరలను గణనీయంగా పెంచిన కేంద్ర ప్రభుత్వం**

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**కరీంనగర్ ప్రభాతవార్త:** కేంద్రంలోని బీజేపీ మోడీ రైతు సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తుందని, 2014 నుండి నేటి వరకు వివిధ పంటల కనీస మద్దతు ధరలను గణనీయంగా పెంచి రైతు పక్షపాతిగా బీజేపీ మోడీ ప్రభుత్వం నిలిచిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణరెడ్డి తెలిపారు. పంటలకు మద్దతు పెంపుపై హర్షం వ్యక్తం చేస్తూ, ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలుపుతూ గురువారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. రైతు మేలు కోసం కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందన్నారు. ముఖ్యంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుని, ఈ ఏడాది ఖరీఫ్‌లో పలు పంటలకు గిట్టుబాటు ధరల పెంపునకు కేంద్ర కేబినేట్ ఆమోదం తెలిపి, 2023-24 మార్కెటింగ్ సీజన్ కోసం ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధర(ఎంఎస్‌పి)ని పెంచిందన్నారు. ఈ క్రమంలో వరికి కనీస మద్దతు ధర 7శాతం పెంచిందని, పెసర్లకు కనీస మద్దతు ధర 10 శాతం, క్వింటా కందులకు రూ.7వేలు, రాగులకు రూ.3,846, పత్తి రూ.6,620, సోయాబీన్ రూ.4,600, నువ్వులు రూ.8,635, మొక్కజొన్న రూ.2,050, సజ్జలు రూ.2,500లకు పెంచుతూ నిర్ణయం తీసుకుందన్నారు. వరి క్వింటాలుకు రూ.143 చొప్పున, పెసర్లకు క్వింటాలుకు రూ.823 చొప్పున, రాగులు క్వింటాలుకు రూ.268చొప్పున పెంచిందని, పంటలపై ఎమ్మెస్పీ పెంచడం సంతోషకరమన్నారు. అంతేకాకుండా ఎరువులపై లక్ష కోట్ల సబ్సిడి అందిస్తూ రైతులకు అండగా నిలుస్తుందని, 9 ఏళ్లుగా అన్ని రకాల ధన్యాలకు మద్దతు ధరను గణనీయంగా పెంచి రైతు శ్రేయస్సు కోసం ఎనలేని కృషి చేస్తుందన్నారు. రైతును రాజు చేసే లక్ష్యంతోనే కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు.

## పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో

# మంత్రి కొప్పుల ఈశ్వర్



**వెల్గటూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చెగ్యాం గ్రామంలో సర్పంచ్ రామిల్ల లావణ్య సనీల్ ఆధ్వర్యంలో గురువారం పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని,సమృద్ధిగా వర్షాలు కురవాలని,త్రాగు,సాగునీటి కొరత లేకుండా ప్రజలను కాపాడాలని అమ్మవారిని మనసారా వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రంగు తిరుపతి,కోమటిరెడ్డి సింధూజరెడ్డి,వివిధ కుల సంఘ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## జూన్ 9న నియోజకవర్గ కేంద్రాల్లో

# సంక్షేమ సంబురాల నిర్వహణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లాలో మూడు నియోజక వర్గ కేంద్రాలలో సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జూన్ 9న సంక్షేమ సంబురాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10గంటల సమయంలో ప్రతి నియోజక వర్గంలో ఆసరా ఫింఛన్, కల్యాణ లక్ష్మీ, షాదిముబారక్, గొర్రెల పంపిణీ పథకం, వివిధ సంక్షేమ పథకాల లబ్దిదారులతో సంక్షేమ సంబురాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. పెద్దపల్లిలోని నందన గార్డెన్స్‌లో, రామగుండంలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో, మంథని నియోజక వర్గంలోని ఎస్ఎల్‌బి ఫంక్షన్ హాల్‌లో సంక్షేమ సంబురాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం మాది

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**పాలకుర్తి, ప్రభాతవార్త:** కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ఏర్పాటు తరువాత ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గతంలో ప్రజలు అధికారుల చుట్టూ, నాయకుల చుట్టూ తిరిగి తిరిగి వేసారిన ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేదని, కెసిఆర్ నాయకత్వంలో ప్రస్తుతం ప్రతీ ఇంటికి ఏదో రూపకంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆయన అన్నారు. చెరువుల పండగ సందర్భంగా మండలంలోని ఈసాలతక్కళ్లపల్లిలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు చందరన్నను బతుకమ్మలు, బోనాలతో స్వాగతించారు. గ్రామస్తులతో కలిసి తలపై బోనం ఎత్తుకున్న చందర్ చెరువు కట్ట వరకు ర్యాలీగా సాగారు. అనంతరం చెరువు కట్ట వద్ద ఏర్పాటు చేసిన ఘాట్ వద్ద మహిళలతో కలిసి ఆయన కాసేపు బతుకమ్మ ఆడిపాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణ లక్ష్మీ ఒక ఇంటికి, రైతు బంధు మరో ఇంటికి, రైతు భీమా ఇంకో కుటుంబానికి, కెసిఆర్ కిట్ మరొకింటికి ఇలా చెప్పుకుంటూ పోతే ఏదో ఒక సంక్షేమ ప్రతి ఇంటికి అందిస్తున్న ప్రభుత్వం మాదని చందర్ పేర్కొన్నారు. చెరువులకు జలకళ తీసుకు వచ్చిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. రామగుండంలో మెడికల్ కాలేజీ రావడం, ఈ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి అనువుగా వచ్చాయని ఆయన అన్నారు. అనంతరం ఆయన గ్రామస్తులందరినీ చెరువుల పండుగ విజయవంతం చేసినందుకు అభినందించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఎర్రం స్వామి, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఇంజపురి నవీన్, గ్రామ శాఖ అధ్యక్షుడు బండి శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు ముల్కాల కొమురయ్య, సీనియర్ నాయకులు తీగల కొమురయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుర్ల శ్యాం, మంత్రి రామచందర్‌తోపాటు ఇరిగేషన్ శాఖ డిఇ కీర్తి, ఐసిడిఎస్ ఏపిఎం సదానందం తదితరులున్నారు.



# భూగర్భ జలాలను పెంచిన ఘనత కేసీఆర్‌ది





**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** భూగర్భ జలాలను పెంచిన ఘనత కేసీఆర్ దేనని నూనెటి సంపత్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం దశబ్ది ఉత్సవాలలో భాగంగా చెరువుల పండుగ కార్యక్రమంలో పాల్గొని ఎంపీపీ,జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పటినుండి రైతుల సంక్షేమం కోసం సాగునీటి ప్రాజెక్టులకు పెద్దపీట వేసిందన్నారు. గత పాలనలో చెరువులు ఎండిపోయి పంటలు పండక అప్పుల పాలై రైతులు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయిన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం కాకతీయుల కాలంలో తవ్విన చెరువులను మిషన్ కాకతీయ పథకం ప్రవేశపెట్టి చెరువులకు పునర్జీవనం పోశారన్నారు.చరువు పండుగ కార్యక్రమంలో మహిళలు బోనాలు బతుకమ్మలతో చెరువుల వద్దకు వచ్చి కోలాటం ఆడారు.అధికారులు,ప్రజాప్రతినిధులు గ్రామస్థులు అందరూ కలిసి కట్ట మైసమ్మకు చేసి భోజనం చేశారు.అలాగే మండలంలోని గంగారం గ్రామంలో సర్పంచ్ కొనుకటి మల్లారెడ్డి ఆధ్వర్యంలో గ్రామశివారులో ఉన్న కోణాలకుంట వద్ద బతుకమ్మ సంబరాలు జరిపించారు. అనంతరం సహా పనికి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్, జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,తహసీల్దార్ అనుపమరావు, ఎంపీడీవో రామ్మోహన్ ఆచారి,వైస్ ఎంపీపీ శిరీష,కాల్వశ్రీరాంపూర్ సర్పంచ్ ఆడెపు శ్రీదేవి రాజు, సర్పంచ్ బండ రవీందర్‌రెడ్డి,గంగారం ఎంపీటీసీ కదురు మానస సతీష్,ఆయా గ్రామసర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే బీసీలకి సంపూర్ణ న్యాయం

**- బీసీ కులాల మధ్య చిచ్చుకి బీఆర్ఎస్ ప్రయత్నం**

**- డీసీసీ బిసి సెల్ అధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** గత తొమ్మిది సవంత్సరాలలో బీసీ ఋణాల కోసం 9 లక్షల మంది దరఖాస్తు చేసుకుంటే ఇప్పటివరకు కేవలం 40 వేల మందికి మాత్రమే రూ.50వేలు చొప్పున మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఋణాలిచ్చి చేతులు దులుపుకుందని కరీంనగర్ డీసీసీ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ అన్నారు. మళ్లి ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులమీదుగా మరో దగా కార్యక్రమానికి శ్రీకారం రాష్ట్ర ప్రభుత్వం చుట్టబోతుందని, రాష్ట్రంలో ఉన్న బీసీ బిడ్డలందరూ గమనించాలని కోరారు. గురువారం కరీంనగర్‌లోని ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీల కోసం గతంలో 2017-18, 2018-19 సంవత్సరాలకి గాను రూ.1,000 కోట్ల కేటాయింపులు చేస్తే కేవలం రూ.351 కోట్ల మాత్రమే ఖర్చు చేసారని, 2019-23కోసం 1300 కోట్లు కేటాయించినా ఒక్క రూపాయి ఖర్చు చేయని అసమర్ధ రాష్ట్ర ప్రభుత్వం బిఆర్ఎస్ తెలిపారు. బీసీ ఫెడరేషన్‌లకి ఇప్పటివరకు రూ.1 కూడా చెల్లించకుండా మళ్లీ ఇప్పుడు ఎన్నికల కోసం కొత్త బిచ్చగాడి వేషంలో బీసీలని మోసం చెయ్యడానికి బీఆర్ఎస్ వస్తుందన్నారు. రాష్ట్రంలో 112 బీసీ కులాలుంటే కేవలం 15 కులాలకు మాత్రమే సర్క్యులర్ జారీ చేసి మిగతా బీసీ కులాలని ఏం చేస్తారో ముఖ్యమంత్రి, బీసీ మంత్రి గంగుల కమలాకర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎలక్షన్స్‌లో గెలుపు కోసం బీసీ కులాల మధ్య చిచ్చు పెట్టడానికే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేవలం 15 రోజుల వ్యవధిలో బీసీ కుల పత్రంతో పాటు ఆదాయ ధ్రువీకరణ పత్రం ఎలా సాధ్యం అవుతుందో తెలియక బీసీ బిడ్డలు తల పట్టుకుంటున్నారని తెలిపారు. బీసీలకు బీసీ బంధు ఇవ్వకుండా కేవలం రూ.లక్ష ఋణం ఇస్తామని చేసిన ముఖ్యమంత్రి ప్రకటనతో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై మంత్రి గంగుల మైనం వహించడం సిగ్గు చేటన్నారు. ఈ ప్రెస్ మీట్‌లో జిల్లా బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ సాయిరి దేవయ్య, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి రామిడిడ రాజిరెడ్డి, బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధులు కడారి రాజేశం, వరహాల చారి, పాండ్రాల లింగమూర్తి, సుదగోని తిరుపతి గౌడ్, గోల్లేనా కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం జలాలతో నిండుకుండల్లా మారిన చెరువులు

**- చేపలను దిగుమతి చేసుకునే స్థాయి నుండి ఎగుమతి చేసే స్థాయికి ఎదిగాము**

**- మండుటెండల్లో కూడా మత్తడులు దూకుతున్న చెరువులు**

**- బోనాలతో, బతుకమ్మలతో చెరువుల వద్దకు భారీగా తరలిన మహిళలు**

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**



**జమ్మికుంట, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో రాష్ట్రం సస్యశ్యామలం అయిందని నేడు రైతుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నమంటే ఉచిత కరెంటు చెరువుల్లో, కుంటల్లో పుష్కలంగా నీరు ఉండడమే కారణమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. గురువారం బోనాలు, బతుకమ్మలతో జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో చెరువుల వద్ద తెలుగింటి ఆడపడచులు చేసుకున్న సంబరాల కార్యక్రమాలను ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి హజరై మాట్లాడుతూ.... కాళేశ్వరం ప్రాజెక్టుతో రాష్ట్రంలోని చెరువులు, కుంటలు నీటితో కళకళలాడుతున్నాయని అన్నారు. మండుటెండల్లో కూడా చెరువులు మత్తడులు దూకుతున్నాయని అన్నారు. సిఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు తాగునీటికి సాగునీటికి ఇబ్బంది లేకుండా ఎన్నో ఇబ్బందులు ఎదురైనా వాటిని అధిక మించి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టించాడని అన్నారు. రాష్ట్రంలోని చెరువులు, కుంటల్లో చేప పిల్లలు, రొయ్యలు విడుదల చేశామని అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడికతీత చేపట్టిందని నేటి ప్రాజెక్టుల నిర్మాణం వల్ల అన్నంతో పాటు మత్స్యరంగం మంచి ప్రగతిని సాధించిందని ఆయన అన్నారు. అనంతరం జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయం నుండి మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు దంపతులు, వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి ఆధ్వర్యంలో మహిళలు కోలాటాలతో డప్పుచప్పుళ్ళతో భారీగా ర్యాలీ తీసి చెరువు వద్దకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ పాలకవర్గం కమీషనర్ బి. శ్రీనివాస్, మేనేజర్ భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఈవిఎం గోడౌన్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**మొదటి పేజి తరువాయి..**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహారాష్ట్ర రాష్ట్రంలోని చంద్రపూర్ జిల్లాకు చెందిన ఈవిఎంలను తరలించడానికి ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా ఆదేశించిందని, కమిషన్ ఆదేశాల మేరకు ఈవిఎంలను తరలించడానికి గాను జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధుల సమక్షంలో ఈవిఎం గోడౌను తెరవడం జరిగిందని, అదే విధంగా ఈవిఎంలను తరలించడానికి ఏర్పాట్లను చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ ప్రతినిధి బండ రమణరావు, సిపిఐ పార్టీ ప్రతినిధి కొసిరెడ్డి సురేందర్‌రెడ్డి, సీపీఐ(ఎం) పార్టీ ప్రతినిధి దరవత్ నరేష్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మోహన్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, ఎంఐఎం పార్టీ ప్రతినిధి అమన్, టిడిపి పార్టీ ప్రతినిధి అగయ్య, తహసిల్దార్ సుధాకర్, కలెక్టరేట్ ఏఓ జగత్ సింగ్, ఎలక్షన్ డిటి తహసీన్, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజన్న హుండీ ఆదాయం 2 కోట్లు



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారికి భక్తులు సమర్పించిన వివిధ కానుకల ద్వారా 2 కోట్ల 1 లక్ష ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు. గత 15 రోజులుగా భక్తులు సమర్పించిన వివిధ కానుకల హుండీ లెక్కింపు గురువారం ఆలయ ఓపెన్ స్లాబ్ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ లెక్కింపులో నగదు రూపేణా రెండు కోట్ల ఒక లక్షా 59 వేల 750 రూపాయల నగదు, 211 గ్రాముల 500 మిల్లీ గ్రాముల బంగారం, 17 కిలోల 500 గ్రాముల వెండి ఆదాయంగా సమకూరినట్లు తెలిపారు.

## రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

**- బండి సంజయ్ ఎంపీగా ఏం చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలి**

**- జిల్లా గ్రంధాలయ చైర్మన్ అనిల్‌కుమార్ గౌడ్**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త** ఎంపీ బండి సంజయ్ కరీంనగర్‌కు త్రిబుల్ ఐటీ మంజూరు చేయించాలని జిల్లా గ్రంధాలయ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎలాంటి మద్దతు ఇవ్వకున్న సీఎం కేసీఆర్ ప్రతి జిల్లాకో మెడికల్ కళాశాలను మంజూరు చేశారని తెలిపారు. అందులో భాగంగా కరీంనగర్ జిల్లాకు మంజూరైన మెడికల్ కళాశాలకు మెడికల్ కౌన్సిల్ అనుమతి ఇవ్వటం హర్షనీయమన్నారు. గురువారం కరీంనగర్‌లోని టిఎన్‌జిఓ ఫంక్షన్ హాల్‌లో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం అనిల్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 150 మెడికల్ కళాశాలలతో పాటు ప్రతి కళాశాలకు రూ.500కోట్ల నిధులను మంజూరు చేస్తే తెలంగాణకు కనీసం ఒక్క మెడికల్ కాలేజీ కూడా తీసుకురాలేదని దద్దమ్మ బీజేపీ ఎంపీలు ఉన్నారని వ్యాఖ్యానించారు. సీఎం కేసీఆర్ కరీంనగర్‌లో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడంతో పాటుగా అనుమతులు కూడా సాధించారని అన్నారు. గతంలో వినోద్‌కుమార్ కరీంనగర్ ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ త్రిబుల్ ఐటీ సాధన కోసం ప్రయత్నాలు చేశారని, చేతగానితనం వల్ల త్రిబుల్ ఐటీ కర్ణాటకు తరలిపోయిందని విమర్శించారు. ఆ స్థలంను రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలకు కేటాయించడం జరిగిందన్నారు. ఎంపీగా ఏమి సాధించలేని బండి సంజయ్ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకునే విధంగా ఇష్టరాజ్యంగా విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. సంజయ్ ఎంపీగా ఎన్నికైన నాటి నుండి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఏం అభివృద్ధి చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అభివృద్ధి గురించి పట్టించుకొని ఎంపీని ఎన్నుకున్నందుకు ప్రజలు కూడా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బీజేపీ ఎంపీలు కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సినా నిధులను సాధించడంలో అట్టర్ ఫ్లాప్ అయ్యారని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉన్న కూడా కనీసం వారు గెలుపొందిన నియోజకవర్గాల అభివృద్ధి కోసం కూడా నిధులు మంజూరు చేయించుకోలేని దుస్థితిలో బీజేపీ ఎంపీలు ఉండడం సిగ్గుచేట్టన్నారు. గతంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉన్న కూడా ఎంపీగా వినోద్‌కుమార్ కేంద్రం నుంచి ఎన్నో సాధించారని గుర్తు చేశారు. కరీంనగర్‌కు స్మార్ట్ సిటీని సాధిచంటంతో పాటుగా జాతీయ రహదారులు మంజూరు చేయించారన్నారు. ఎంపీ బండి సంజయ్ గతంలో మంజూరు అయినా ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయించుకోలేకపోతున్నారని తెలిపారు. కేంద్రంలో నుంచి ప్రాజెక్టులను సాధించిన తర్వాతే బీజేపీ నాయకులు ప్రజల వద్దకు ఓట్ల కోసం రావాలన్నారు. ఏం పనులు చేయలేని బీజేపీ, కాంగ్రెస్‌లకు కరీంనగర్ అసెంబ్లీలో మంత్రి గంగుల కమలాకర్‌పై పోటీ చేసేందుకు అభ్యర్థులు కూడా దొరకని దీనస్థితిలో ఉన్నారని అన్నారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను కరీంనగర్ నియోజకవర్గంలో ప్రజలు గెలిపించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా వినోద్‌కుమార్ గెలిచిన తర్వాత కరీంనగర్‌కు త్రిబుల్ ఐటీ సాధించి తీరుతామన్నారు. అభివృద్ధిపై చిత్తశుద్ధి లేని బీజేపీని ప్రజలు గమనించాలని, ఈ పార్టీలకు ప్రజలు తగిన బుద్ది చెప్పాలన్నారు. ఈ ప్రెస్ మీట్‌లో నగర బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్‌రెడ్డి, బీఆర్ఎస్‌వీ నియోజకవర్గ అధ్యక్షులు ఫహాద్, యువత అధ్యక్షులు దీకొండ కులదీప్, బందరపు అజయ్‌కుమార్ గౌడ్, మైనార్టీ అధ్యక్షులు మీర్ శౌకత్ ఆలి, మహిళా నాయకులకు గందే కల్పన, ఆరే రవి గౌడ్, నారదాసు వసంత్ రావు, పటేల్ శ్రావణ్‌రెడ్డి, వొడ్నాల రాజు, సోమిరెడ్డి నరేష్‌రెడ్డి, జీఎస్ ఆనంద్, వడ్లకొండ పర్శురామ్, బోంకూరి మోహన్, మాడిశెట్టి అజయ్, పొన్నం శ్రీకాంత్, యువరాజు యాదవ్, పొరండ్ల నితీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చెరువుల పండుగ వేడుకలు




**ఎలిగేడు,ప్రభాతవార్త :**
తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం ఎలిగేడు,జూలపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా చెరువుల పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాల్లో మహిళలు బతుకమ్మ బోనాలను నెత్తిమీద పెట్టుకుని చెరువుల వద్దకు జలపూజలు నిర్వహించారు.డప్పు చప్పుళ్ల డీజే సాంగ్‌లతో చెరువు కట్టల వద్ద చెరువుల పండుగ కూలోహలంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఆవిర్భావం తర్వాత తెలంగాణ ప్రభుత్వం మిషన్ కాకతీయ కార్యక్రమం ద్వారా చెరువులో పూడిక తీత పనులు చేపట్టడం వల్ల భూగర్భ జలాలు పెరిగి రైతుల కళ్ళల్లో ఆనందం వ్యక్తం అయింది అన్నారు.అనంతరం చెరువు కట్టల వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు తానుపర్తి స్రవింతి మోహన్‌రావు, కూసుమట్ల రమాదేవి,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక,జూలపల్లి జెడ్పిటిసి లక్ష్మణ్, డిఆర్‌డివోపిడి శ్రీధర్, సర్పంచులు సింధుజ, కె.వెంకటేశ్వరరావు, కావేరి భూమేష్, ఐలయ్య యాదవ్, ప్రభావతి, తంగెళ్ల స్వప్న, విజేందర్‌రెడ్డి, చిలుముల సౌమ్య, సింగిరెడ్డి, ఎల్లవ్వ, దుగ్యాల శ్వేత,మాడకొండల రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు దారబోయిన నరసింహ యాదవ్,ఎంఈవో కవిత,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి,సింగిల్విండో చైర్మన్లు గోపి విజయభాస్కర్‌రెడ్డి,వేణుగోపాల్‌రావులతో పాటు అన్ని శాఖల అధికారులు స్వశక్తి సంఘాల మహిళలు, అంగన్వాడి ఆశ ఆయాలు,గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రామగిరిలో వైభవంగా నిర్వహించిన మన ఊరు మన చెరువుల పండగా



**రామగిరి-ప్రభాతవార్త**
రామగిరి మండలం లోని నాగెపల్లి, లొంక కేసారం, కల్వచర్ల,పన్నూరు మరియు పలు గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం రోజున మన ఊరు మన చెరువుల పండగా కార్యక్రమాన్ని ఆయా గ్రామాల సర్పంచులు ఎండి.మంజూర్,కొండవేన ఓదెలు యాదవ్,అల్లం పద్మ,గంట పద్మ ఆద్వర్యంలో కన్నులపండగగా నిర్వహించారు.ఈ సంధర్భంగా సర్పంచులు
బతుకమ్మలు,బోనాలు ఎత్తుకోని డప్పు చప్పుల్లతో,మహిళా కోలాట నృత్యాలతో,డీజే సౌండ్ మోతలతో డ్యాన్సులు చేస్తూ గ్రామంలోని పురవీదుల గుండా ఊరెగింపుగా బయలుదేరి చెరువు వద్దకు వెళ్ళి బతుకమ్మ ఆటా పాటలతో చెరువు పండుగను జరుపుకున్నారు.అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సాయినాథ్,ఎంపిపి దేవక్క, ఎంపిడిఓ రమేష్,పంచాయతి కార్యదర్శులు, మాజి మార్కెట్ కమిటి చైర్మన్ పూదరి సత్యనారాయణ,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు,ప్రజలు,అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

## ఓదెలలో గ్రామ గ్రామాన వైభవంగా చెరువుల పండుగ

**ఓదెల, ప్రభాత వార్త:**
ఓదెల మండలంలో ఓదెల మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో వైభవంగా చెరువుల పండుగ ఘనంగా నిర్వహించారు. ఓదెలలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు నీటి అవసరాలకు దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం చెరువుల ప్రాధాన్యతను గుర్తించి మిషన్ కాకతీయ పథకం ద్వారా వాటిని పటిష్టం చేసిందని రాష్ట్ర అవరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా గురువారం చేపట్టిన చెరువుల పండుగ కార్యక్రమాలు ఒక పండగ మాదిరిగా తలపించాయని అదే విధంగా వివిధ గ్రామాల్లోని ఊరురా చెరువుల వద్ద మహిళలు బోనాలు అలాగే బతుకమ్మల సందడితో మత్స్యకారులు వలలతో ఒక పండుగ వాతావరణంలో ఆట పాటలతో బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ..... నాడు నేడు సాగునీటి తీరులో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి తీరును వ్యత్యాసాలను ప్రజలకు వివరించి సిఎం కేసీఆర్ ముందుచూపుతో చెరువుల మరమ్మత్తుతో కష్టాలు తప్పయ్యాని తెలిపారు. వేసవి కాలంలో కూడా చెరువులో నీటి నిలువ ఉందంటే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకం ద్వారా చెరువులు స్వరూపాన్ని ఉన్నాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుకాదేవి, మార్కెట్ వైస్ చైర్మన్ ఐరెడ్డి వెంకట్ రెడ్డి, ఎస్ఆర్ఎస్పీ డిఈ భాస్కర్, ఎంపిడివో జి. సత్తయ్య, ఏపిఎం లత మంగేశ్వరి, ఎంపివో వాజీద్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, గుండేటి మధు యాదవ్, కర్క మల్లారెడ్డి, పులుగు తిరుపతి రెడ్డి, సరిత రవికుమార్, లక్ష్మి, వస్రం నాయక్, ఓజ్జా కోమలత, శ్రీనివాస్, ఐరెడ్డి సరోజన కిషన్ రెడ్డి, గోపు లావణ్య నారాయణ రెడ్డి, సరోజన



మొండయ్య, సంధ్యారాణి శ్రీనివాస్, మనమ్మ శంకర్, ఓదెలు, నోముల పద్మావతి, ఇంద్రారెడ్డి, జీల తిరుపతి గుంటి సునీత శ్రీనివాస్, మాలతి సమ్మిరెడ్డి, కల్లపెల్లి సరిత రవి కుమార్, రామరాజు రెడ్డి, స్వరూప శ్రీనివాస్, దామోదర్ రెడ్డి, కొమురయ్య, ఎల్లస్వామి, మ్యాడగోని భాగ్యమ్మ, కొమురయ్య, ఆలయ ధర్మకర్తలు డాక్టర్ రాజన్న, డాక్టర్ సతీష్, శ్రీకాంత్ గౌడ్, సువర్ణ, జలపతి మహేందర్ రెడ్డి, నరేష్, ఉప సర్పంచ్ కుమార్, మహేష్, శ్రీణివాస్ రెడ్డి, ఏఈలు సమ్మిరెడ్డి, శివరాజ్, గ్రామశాఖ అధ్యక్షులు పోలోజు రమేష్, శనవేని మొండయ్య, రావుల స్వామి, అధికారులు, మహిళలు, నాయకులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి గురువారం ముదిరాజ్ భవన నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ధర్మారం గ్రామ ప్రజలు సుబిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోట, కౌన్సిలర్లు బొంగోని వీరన్న, మారేపల్లి బిక్షపతి, కేడీసిసి వైస్ చైర్మన్ పింగిళి రమేష్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అబ్బాపూర్ లో బట్ట సంచులు పంపిణీ



**ఎలిగేడు,ప్రభాతవార్త :**
జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ ఆదేశాల మేరకు ప్లాస్టిక్ నివారణలో భాగంగా ప్రజలకు బట్ట సంచులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు,రమేష్, గునే మల్లారెడ్డి,మహిళలతో పాటు రాజిరెడ్డిలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి




**గోదావరిఖని, ప్రభాతవార్త.**
సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను శ్రమదోపిడీ నుంచి విముక్తి చేస్తామని వారిని పర్మినెంట్ చేస్తామని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీని అమలు చేయాలని ఎఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, ఎఐటియుసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు శనిగల శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. గురువారం సింగరేణి ఆర్జీ 1 ఆఫీస్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఛలో కొత్తగూడెం కరపత్రం విడుదల కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ జూన్ 11న ఛలో కొత్తగూడెం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో విజయ, నాగమ్మ, భాగ్యలక్ష్మి, దిలీప్, దుర్గమ్మ, మధుర, దేవమ్మ, కాంట్రాక్టు కార్మికులున్నారు.

## సింగరేణి కార్మికులకు ఇచ్చిన వాగ్ధానాలను అమలు పరచాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**
నేడు మంచిర్యాలకు వస్తున్న సిఎం కెసిఆర్ గత సింగరేణి ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేస్తూ యాజమాన్యంకు ఆదేశాలు ఇవ్వాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులకు ఆదాయ పన్ను రద్దు చేయాలని, నూతన అండర్ గ్రౌండ్ మైన్స్ ప్రారంభించాలని, మారు పేర్లపై పని చేసే వారిని సొంత పేర్లపై రెగ్యూలరైజ్ చేయాలని, వారసత్వ ఉద్యోగం అందరికీ అవకాశం కల్పించాలని, డిపెండెంట్‌లకు 40 సంవత్సరాల వయస్సు వరకు ఉద్యోగం కల్పించాలని, సింగరేణి కార్మికుల సొంతింటి పథకం కోసం రెండు గుంటల భూమి ఇచ్చి, పది లక్షల వడ్డీ లేని రుణం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## మార్కెట్ చైర్మన్‌కు ఘన సన్మానం



**ముత్తారం, ప్రభాతవార్త.**
పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జడల సురేందర్‌ను ముత్తారం మండలంలోని రామక్రిష్టాపూర్ గ్రామ సర్పంచ్ ఉప్పు సుగన శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కెసిఆర్ సేవాదళ్ మండల అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, ఉపాధ్యక్షుడు సునీల్, ఆర్ఎస్ఎస్ కన్వీనర్ శ్రీను, దొంగల కొమురయ్య, ఈసంపల్లి రాజమల్లు, దండె రవి, హరీష్, శ్రీనివాస్, సది, మధూకర్, భీమయ్య తదితరులున్నారు.

# నాడు పట్టాలు ఇచ్చారు నేడు భూములను లాక్కుంటున్నారు

**- ఎక్లాస్‌పూర్ గ్రామంలో ధళితుల నిరసన**

**- దళితులకు ఇచ్చిన భూముల్లో నేడు పట్టాల పంపిణీ**

మంథని రూరల్ - ప్రభాతవార్త



నాడు నిరుపేద దళితులకు ప్రభుత్వం భూములు ఇవ్వగా నేడు తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా ప్రభుత్వం దళితులకు ఇచ్చిన భూములను లాక్కొని ఇతర కులాల వారికి పట్టాలు ఇవ్వటానికి సిద్దపడగా తమ భూములను ప్రభుత్వం తిరిగి తీసుకోవటాన్ని నిరసిస్తూ గురువారం దళితులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. వివరాలు ఈవిధంగా ఉన్నాయి. మంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామశివారులోని 32 సర్వేనంబర్‌లో దాదాపు 5 ఎకరాల మేరకు దళితులకు 35 సంవత్సరాల క్రితం పట్టాలు ఇచ్చారు. కాగా ఈ భూమి వర్షాకాలంలో నీటితో నిండిపోయి ఇంటినిర్మాణాలకు అనువుగా లేకపోవటంతో దళితులు ఆభూమిని చదును చేసుకుంటూ అలాగే ఉంచుకున్నారు. ప్రస్తుతం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పేదలకు నేడు శుక్రవారం ఇండ్ల పట్టాలు పంపిణీ చేయాలనే ఉద్దేశంతో ప్రభత్వం ప్రభుత్వ భూమి ఖాళీగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడే అదే గ్రామానికి చెందిన నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని నిర్ణయించటంతో రెవెన్యూ అధికారులు ఎక్లాస్‌పూర్ గ్రామ శివారులోని 32 సర్వేనంబర్‌ను గుర్తించారు. ఇక్కడ పట్టాలు ఇచ్చి 30సంవత్సరాలు దాటినను ఏలాంటి పనులు చేయకపోవటంతో పాటు ఇంటినిర్మాణాలు చేసుకోకపోవటంతో దళితులకు ఇచ్చిన పట్టాలను రద్దు చేస్తూ వాటి స్థానంలో కొత్తవారికి ఇవ్వాలని నిర్ణయించారు. ఈ సర్వేనంబర్‌లో 5.30ఎకరాలను దళితులకు కేటాయించగా దానిలో కేవలం మాలలకు కేటాయించిన 2ఎకరాల స్థలాన్ని మాత్రమే ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ఇతరులకు పంపిణీ చేస్తుందని దళితులు ఆరోపిస్తున్నారు. తమకు కేటాయించిన స్థలాన్ని ప్రభుత్వం తిరిగి తీసుకుని ఇతరులకు పట్టాలు ఇవ్వటాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని ధళితుల భూములే ప్రభుత్వానికి కావాలా ఇతరులకు కేటాయించిన భూముల జోలికి ఎందుకు పోవటం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. 5.30ఎకరాల భూమిలో మాలలకు కేటాయించిన 2ఎకరాల భూమినే ఎందుకు తీసుకుంటున్నారని పక్కనే మాదిగలకు కేటాయించిన స్థలంతో పాటు బిసిలకు కేటాయించిన స్థలం కూడ ఉందని దానిలో కూడ ఏలాంటి నిర్మాణాలు జరుపలేదని కేవలం తమ భూములనే ఎందుకు లాక్కుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు కేటాయించిన భూములను ప్రభుత్వం లాక్కొంటే తాము చూస్తూ ఊరుకోమని అవసరమైతే ప్రాణ త్యాగం చేసైన తమ భూములను తాము దక్కించుకుంటామని వారు పేర్కొన్నారు. కాగా తమకు న్యాయం చేయాలని కోరుతూ ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన దళితులు జంజర్ల సమ్మయ్య, జంజర్ల శంకర్, జంజర్ల రాములు, లక్ష్మణ్, పసరగొండ మల్లేష్, ఆర్ల శంకరయ్య, ఎరుకల గట్టయ్య, మాదరి గట్టయ్య, జంజర్ల బానమ్మ, ధాంక సుగుణ,ధాంక శంకర్‌తో పాటు పలువురు దళితులు పాల్గొన్నారు.

**నిబంధనల మేరకు పట్టాలు ఇస్తున్నాం: తహసీల్దార్**

మండలంలోని ఎకా స్‌పూర్ గ్రామశివారులోని 32 సర్వేనంబర్‌లో ఖాళీగా ఉన్న 2ఎకరాల స్థలంలో ప్రభుత్వ నిబంధనలమేరకే ఇండ్లులేని పేదవారికి పట్టాలు ఇస్తున్నామని తాహసీల్దార్ బండి ప్రకాశ్ తెలిపారు. 35సంవత్సరాల క్రితం పట్టాలు ఇచ్చారని చెపుతున్న దళితుల వద్ద ఏలాంటి పత్రాలు లేవని పత్రాలు ఉన్నవారు తమ కార్యాలయంలో చూపించాలని కోరామన్నారు. ప్రస్తుతం 40మందికి పట్టాలు ఇవ్వటానికి నిర్ణయించగా 27మంది లబ్దిదారులు ఎంపికైనారని దళితులు కూడ ధరఖాస్తు చేసుకుంటే అర్హులైన వారికి పట్టాలు ఇస్తామన్నారు. ప్రస్తుతం దళితులు చేస్తున్న నిరసనను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెలుతామని ఆయన తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటామన్నారు.

# ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పించండి

**- డిఈవో రమేష్ కుమార్**

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండల కేంద్రంలో బాలికల పాఠశాల, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈసరి రవీందర్, పద్మకళ, పాఠశాల సిబ్బందితో కలిసి బడి బాట కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యా శాఖ అధికారి ఎలిమినేటి రమేష్ కుమార్ ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ బడిలో అనేక సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించబడుతున్నాయని, రెండు జత దుస్తులు, పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం ఉచితంగా ప్రభుత్వ బడి విద్యార్థులకు అందిస్తున్నామని, వివిధ సంస్థల చేయూతతో అన్ని బడుల్లో మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని, బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించి, పలువురు విద్యార్థులను ప్రభుత్వ బడిలో చేర్పించారు. అనంతరం కేజీ టూ పిజి భవన నిర్మాణ సముదాయాన్ని పరిశీలించారు. పనులు వేగంగా పూర్తి చేసి, రానున్న విద్యా సంవత్సరం రోజున ప్రారంభోత్సవం జరుపుకునేలా పనులు జరిపించాలని సూచించారు. తదుపరి కేజిబివి పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో జరుగుతున్న వాష్ రూమ్స్, డ్రైనేజీ పనులను పరిశీలించారు. ఇప్పటి వరకు ఉన్న విద్యార్థుల సంఖ్య, నూతన అడ్మిషన్లపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, వసతి, విద్యను అందించాలని సూచించారు. కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల సిబ్బంది, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ నిర్వహకులున్నారు.

# కిసాన్ సెల్ జిల్లా చైర్మన్‌ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

మంథని - ప్రభాతవార్త



పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డిని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట్ల విజయరమణారావు సన్మానించారు. బుధవారం రాత్రి పెద్దపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఆయన సన్మానించారు. ఈ సందర్బంగా విజయరమణారావు మాట్లాడుతూ జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపైన కిసాన్‌సెల్ చైర్మన్ సురేందర్‌రెడ్డి చేస్తున్న పోరాటం అభినందనీయమని ఇదేస్పూర్తితో జిల్లా వ్యాప్తంగా రైతాంగానికి కాంగ్రెస్ పార్టీ పక్షాన ధైర్యాన్ని కల్పించే విధంగా కిసాన్‌సెల్ మరింత కృషిచేయాలన్నారు. తాము కూడ కిసాస్‌సెల్‌కు పూర్తిస్థాయిలో సహాకారం అందిస్తామన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం చూపిస్తున్న నిర్లక్ష్యధోరణిపైన సురేందర్‌రెడ్డి రైతులతో కలిసి చేసి నిరసన కార్యక్రమాలకు మందచి స్పందన వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంతటి అన్నయ్యగౌడ్‌తో పాటు నాయకులు అయిలి ప్రసాద్, పర్శవేన మోహాన్, తిరుపతి, భండారి ప్రసాద్, జిలా సోషల్‌మీడియా ఇంఛార్జ్ ఆరెల్లి కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహాలకు ఆర్థిక సహాయం అందించిన బొద్దుల

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

సుల్తానాబాద్ మండలం గట్టేపల్లి గ్రామంలోని ఇంజపూరి విజయ కూతురు స్వాతి వివాహానికి, కొలనూర్ గ్రామానికి చెందిన యువతీ వివాహాలకు ఆర్థిక సహాయం అందించాలని స్థానిక నాయకులు కెసిఆర్ సేవా దళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పద్మశాలి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్య క్షులు, జూలపల్లి మండల జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ను కోరగా వెంటనే స్పందించి కెసిఆర్ సేవా దళం నాయకుల ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. సహాయం అందించిన బిసి ఉద్యమ నాయకుడు బొద్దుల లక్ష్మణ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కెసిఆర్ సేవా దళం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు దండె వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాతళ్ళ కాంతయ్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్, తౌటం జనార్ధన్ (జానయ్య), జెట్టి సతీష , సాతూరి రాజేశం, పల్లె రమేష్, సుమన్, రాజయ్య, ఇంజపురి సంపత్, నిఖిల్, సాగర్, ఆరేపల్లి నవీన్ తదితరులున్నారు.




# మత్స్య రంగం అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



మత్స్య రంగం అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం పెద్దపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. మత్స్య రంగ అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ రూపొందించిన బుక్లెట్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఫిష్ ఫెస్టివల్‌లో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా రాష్ట్రంలో నీలి విప్లవం వచ్చిందని, చేపల ఉత్పత్తి రెట్టింపైందని, చేపల వృద్ధి గణనీయంగా పెరిగిందని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రభుత్వం మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడిక తీత తీయడం, నీటి ప్రాజెక్టుల నిర్మాణం వల్ల వ్యవసాయ రంగంతోపాటు మత్స్య కార సంఘం మంచి ప్రగతిని సాధించిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి జె.భాస్కర్, జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, మత్స్య కార సంఘం సభ్యులు తదితరులున్నారు.

# నాణ్యమైన బొగ్గుతో ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలి

**- సింగరేణి డైరెక్టర్లు ఎన్‌వికె శ్రీనివాస్, వెంకటేశ్వర్లు**

గోదావరిఖని/యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



నాణ్యమైన బొగ్గుతో ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలని సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ వెంకటేశ్వర్లు సూచించారు. ఈ మేరకు వారు గురువారం ఆర్జీ 1 జీఎం చింతల శ్రీనివాస్, ఆర్జీ 2 జీఎం ఎ.మనోహర్‌తో కలిసి ఆర్జీ 2 ఏరియాలోని ఓసిపి 3, ఆర్జీ 1లోని ఓసిపి 5 పని స్థలాలను పరిశీలించారు. ముందుగా సర్వే మ్యాప్ ద్వారా పని స్థలాలను పరిశీలించి, ఓసిపి 3, ఓసిపి 5 ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలు అడిగి తెలుసుకొని రాబోయే రోజుల్లో డిమాండ్‌కు తగ్గట్లుగా బొగ్గు ఉత్పత్తికి ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. వ్యూపాయింట్ ద్వారా ఓసిపి 3 పని స్థలాలను పరిశీలించారు. ఈ సమావేశంలో ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఓసిపి 5 ప్రాజెక్ట్ అధికారి చంద్రశేఖర్, ప్రాజెక్ట ఇంజనీర్ దుర్గాప్రసాద్, ఓసిపి 3 మెనేజర్ డి.రమేష్, ఓసిపి 3 సర్వే అధికారి నర్సింగ రావు, ఓసిపి 5 సర్వే అధికారి అలీ, సీనియర్ సెక్యూరిటీ అధికారులు పివి.రమణ, వీరారెడ్డి తదితరులున్నారు.

# గర్జన సభను జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.

కొత్తగూడెంలో ఈ నెల 11న జరిగే సిపిఐ ప్రజా గర్జన సభను జయప్రదం చేయాలని సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ కోరారు. గురువారం స్థానిక మార్కండేయకాలనీలో 26వ డివిజన్ సిపిఐ సమావేశం మడికొండ ఓదెమ్మ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోషిక మోహన్, నగర సహాయ కార్యదర్శి తాళ్లపల్లి మల్లయ్యలతో కలిసి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కులాల పేరుతో మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చులు పెడుతూ విభజిస్తున్నారని, నిత్యవసర వస్తువుల ధరలను పెంచుతూ పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. అలాగే 26వ డివిజన్‌లో వీధులకు రోడ్లు నెంబర్లు ఇవ్వాలని, పెద్ద కాలువ నిర్మాణపు పనులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో ఎం.రేణుక, రాజమ్మ, దుర్గమ్మ, మడికొండ నర్సయ్య, బ్రహ్మం, శోభారాణి, లక్ష్మి, సరోజ, సీతా లక్ష్మి తదితరులున్నారు.

# మృగశిర కార్తె రోజున దశాబ్ది ఉత్సవాల్లో చెరువులన్నీ మురిసే

**- గ్రామ గ్రామాన కట్ట మైసమ్మకు సర్పంచ్, ఎంపిటిసిలు నైవేద్యం సమర్పణ**

**- మద్దికుంట, మోహినికుంటలో తీరొక్క వంటలతో ఊరంతా భోజనాలు**



ముస్తాబాద్, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చెరువుల పండుగ పల్లె పల్లెనా పండుగ వాతావరణాన్ని నింపింది. ఒకనాడు బతుకమ్మలు వేద్దామంటే నీళ్ల లేని చెరువుల్లో నేడు కెసిఆర్ ప్రభుత్వం నీలి విప్లవం సృష్టించి నిండు వేసవిలో చెరువులు, మత్తల్లు దుంకిస్తున్న చెరువుల వద్ద ప్రజలు, రైతులు పెద్ద ఎత్తున ఉత్సవాల్లో పాల్గొన్నారు. గంగపుత్రులు వలలతో, డప్పుచప్పులతో, బోనాలతో దాయితమ్ముళ్ల ఆటల మధ్య, అంగరంగ వైభవంగా చెరువుల పండుగ మండలంలోని అన్ని గ్రామాల్లో జరిగింది. ఈ చెరువుల పండుగ మృగశిర కార్తె రోజున ఉండటంతో ప్రజలంతా ఉదయం నుంచే పండుగ వాతావరణంలోకి వెళ్లిపోయారు. ప్రతి గ్రామంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు ఊరందరితో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నీళ్ల లేక మరుగున పడిపోయిన తెలంగాణ సాంప్రదాయాలు నేడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పల్లె పల్లెనా చెరువుల కట్టలపైన తెలంగాణ సాంప్రదాయంతో కట్ట మైసమ్మకు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకొని పూర్వపు అనుభూతిని పొందారు. కాగా, ఎంపిపి జనగామ శరత్ రావు, జడ్పీటిసి గుండం నరసయ్య, రైతు బంధు మండల అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఎంపిడిఓ రమాదేవి, ఎంపివో ఆరిఫ్, ఇరిగేషన్ అధికారులు వంశీక్రిష్ణ, స్రవంతి, పిఆర్ఎఈ ఇనాయతుల్లా, ఆర్ఐ శ్యాం, అధికారులు, మండలంలోని ప్రతి గ్రామంలో జరిగే దశాబ్ధి ఉత్సవ వేడుకలను ఆధ్యాంతం పరిశీలించారు.

## నంబరు ప్లేట్లు లేని వాహనాలపై చర్యలు

చందుర్తి, ప్రభాతవార్త :



నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ అన్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశాల మేరకు ఎస్ఐ రమేష్ చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో నంబర్ ప్లేట్లు సరిగా లేనివ 34 ట్రాక్టర్లను పట్టుకొని అందులో సరిగా నంబర్‌లేని 15 వాహనాలను గుర్తించి నంబర్ ప్లేట్లను సరిదిద్దుకునేలా ట్రాక్టర్ యజమానులకు హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం ఎస్ఐ పెయింటర్‌ను పిలిపించుకొని నంబర్ ప్లేట్లను వేయించారు. నంబర్ ప్లేట్లు సరిగా లేని ట్రాక్టర్ యజమానులు, ద్విచక్ర వాహనదారులు తప్పక నెంబర్ ప్లేట్లు కలిగి ఉండాలని లేనిచో చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.

## రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటే దశాబ్ది ఉత్సవాలా

చందుర్తి, ప్రభాతవార్త :



గ్రామాల్లో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటే తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను నిర్వహించడం ఎంతవరకు సమంజసమని మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లు జరగక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే రుణమాఫీ, గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత ప్రభుత్వాలు సబ్సిడీపై రైతులకు వ్యవసాయ పనిముట్లను, విత్తనాలను అందించారని గుర్తు చేశారు. గ్రామాల్లో నివసించేందుకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయని ప్రభుత్వం ఉత్సవాలు ఎందుకు నిర్వహిస్తుందని ప్రశ్నించారు. బీసీలకు లక్ష రూపాయల రుణం ఎన్నికల జిమ్మిక్కే అన్నారు. రానున్న రోజుల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.

## ముందుకు సాగని ఆసుపత్రి నిర్మాణ పనులు

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నూతన భవన నిర్మాణం పనులు ముందుకు సాగడం లేదు. నూతన ఆసుపత్రి భవన నిర్మాణానికి కోటి 50 లక్షలు మంజూరు కాగా మూడు నెలల నుండి పనులు సాగడం లేదు. స్థానిక ఎమ్మెల్యే రమేష్‌బాబు ఆసుపత్రి నిర్మాణానికి భూమిపూజ చేసినప్పటికీ స్థానిక రాజకీయంతో పనులు ప్రారంభం కావడం లేదు. పనులు ప్రారంభిస్తామన్న కాంట్రాక్టర్‌కు అడుగడుగునా అడ్డు తగులుతున్నారు. గతంలో రెండుసార్లు పనులు ప్రారంభం చేయగా కొంతమంది అడ్డుకున్నారు. గురువారం మళ్లీ ప్రారంభించేందుకు పనులు చేపట్టగా అడ్డుకోవడంతో పనులు నిలిచిపోయాయి. ఇప్పటికైనా ఎమ్మెల్యే రమేష్‌బాబు స్పందించి హాస్పిటల్ నిర్మాణం పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## అంబరాన్నంటిన చెరువుల పండుగ సంబరాలు

**- ఆట పాటలతో ఊరి చెరువుల వద్దకు బతుకమ్మలతో భారీ ర్యాలీ**

**- చెరువు కట్టలపై సభలు, సహపంక్తి భోజనాలు**



తంగళపల్లి, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని తంగళపల్లి మండల వ్యాప్తంగా ఊరూరా చెరువుల పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. బతుకమ్మలతో గ్రామాల్లో మహిళలు భారీ ర్యాలీ తీసి, చెరువుల వద్ద ఆటపాటలతో గ్రామాల కూడళ్ళ వద్ద సంబరాలు వైభవంగా జరుపుకున్నారు. చెరువు కట్టలపై కట్ట మైసమ్మలను నెలకొల్పి, సభలు నిర్వహించి సహపంక్తి భోజనాలు చేశారు. దీంతో మండల వ్యాప్తంగా బతుకమ్మ పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పడగల మానస, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వేణుగోపాలరావు, ఫ్యాక్స్ చైర్మన్లు బండి దేవదాస్, కోడూరు భాస్కర్, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, మండల సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి రాజన్న ప్రచార పాదయాత్ర

గోదావరిఖని, ప్రభాతవార్త.

అంతర్గాం మండలం గొల్లపల్లి గ్రామంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒల్లెపు సాయికుమార్ ఆధ్వర్యంలో 4వ రోజు ఇంటింటికి రాజన్న ప్రచార పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా యూత్ కాంగ్రెస్ రామగుండం నియోజక వర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ నజీముద్దీన్ ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను, వారి ఆర్థిక స్థితిగతులను తెలుసుకొని అభివృద్ధికి నోచుకోని పథకాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ఒల్లెపు సాయి కుమార్ మాట్లాడుతూ ప్రజలకు సంపూర్ణ అభివృద్ధి జరగాలంటే ప్రజల గొంతుక స్థానిక నాయకుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఆలకుంట రాజేశం, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు తరుణ్ కుమార్, ఎల్లంపల్లి గ్రామ అధ్యక్షుడు గుమ్మల శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు మహారాజ్, అనిల్, అజయ్, గొల్లపల్లి, గ్రామస్తులు గణేష్, ఓదెలు తదితరులున్నారు.

## ఎంపీటీసీ బైరినేని రాము ఔదార్యం

**- నిత్యావసర సమయంలో రక్తదానం**

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని చిన్నలింగాపూర్ గ్రామానికి చెందిన రేగుల జ్యోతికి తారక రామ హాస్పిటల్‌లో థైరాయిడ్ ఆపరేషన్‌కు అత్యవసరంగా రక్తం అవసరం కాగా వెంటనే స్పందించి ఎంపిటిసి బైరినేని రాము రక్తదానం చేశారు. సిరిసిల్ల బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేసిన ఎంపిటిసి రాముకు రేగుల జ్యోతి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఏర్పాటు

**- రిజిస్ట్రేషన్ పేపర్లు మత్స్యకారులకు అందజేత**



తంగళపల్లి, ప్రభాతవార్త :

జిల్లా మత్స్యశాఖ సహకార సంఘం ఆధ్వర్యంలో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో సిరిసిల్లలో గురువారం నిర్వ హించారు. ఇందులో సారంపల్లి మత్స్యపారిశ్రామిక సహకార సంఘం రిజిస్ట్రేషన్ పేపర్లను జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, తంగళపల్లి ఎంపిపి పడగల మానసల చేతుల మీదుగా నూతన మత్స్యపారిశ్రామిక సహకార సంఘం రిజిస్ట్రేషన్ పేపర్లను సంఘం సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు చెన్నవేణి కనకయ్య, కూనవేని పర్శరాములు, బరిగెల నర్సయ్య, గుండి సతీష్, కూనవేని మల్లేశం, గుండి బాలరాజు, గుండి పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

**-ఊరూరా బోనాల పండుగ**



చందుర్తి, ప్రభాతవార్త :

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు చందుర్తి మండలంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో బోనాల పండుగ నిర్వహించారు. చెరువుల వద్ద వన బోజనాల పండుగను నిర్వహించారు. మండలంలో బండపల్లి గ్రామంలో సర్పంచ్ న్యాత విజయ జార్జు, మూడపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ చిలుక అంజిబాబు ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఊర చెరువు వద్ద సహపంక్తి భోజనాలు చేశారు. మల్యాల, మర్రిగడ్డ, చందుర్తి, జోగాపూర్ తదితర గ్రామాల్లో దశాబ్ది ఉత్సవాల్లో బోనాల పండుగను నిర్వహించి పండుగను జరిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బైరగోని లావణ్య, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, ఎంపిడివో రవీందర్, అన్ని గ్రామాల సర్పంచులు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## రుక్మాపూర్ లో పార్టీలకు అతీతంగా దశాబ్ది వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పార్టీలకు అతీతంగా నిర్వహించారు. ఈ మేరకు చెరువు వద్ద కట్ట మైసమ్మకు గ్రామంలోని అన్ని కుల సంఘాల ఆద్వర్యంలో గొర్రె పొటెలుతో జడతపట్టించి పండగను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలుక లింగయ్య, ఉపసర్పంచ్ చిరంజీవి, కార్యదర్శి మహితాబ్‌తో పాటు అన్ని కుల సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

# అదినాయకుడు డాక్యుమెంటరీ పోస్టర్ ఆవిష్కరణ

## - బత్తుల భూమయ్య సామాజిక సేవలపై డాక్యుమెంటరీ చిత్రీకరణ



**చొప్పదండి ప్రభాతవార్త:**
చొప్పదండి పట్టణానికి చెందిన వెల్గటూర్, ధర్మపురి, బుగ్గారం మండలాల విద్యాధికారి బత్తుల భూమయ్య పలు విద్యారంగ సామాజిక సేవలపై ఆయనకు 2020లో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ప్రధానోపాధ్యాయ ఆవార్డును రాష్ట్ర స్థాయిలో అందించడంతో ఆయన సేవ కార్య క్రమాలపై అధినాయకుడు పేరుతో రెండుగంటల నిడివి గల డాక్యుమెంటరీని చిత్రికరించారు. ఈ నేపథ్యంలో దాని వాల్‌పోస్టర్‌ను చొప్పదండి పట్టణ కేంద్రంలో పలు స్వచ్ఛందం సంఘాల ఆద్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ బత్తుల భూమయ్య అందించిన సేవలు సమాజానికి ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని వారి సేవలను కొనియాడారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుమ్లాపూర్ ఎంపిటిసి బత్తుల లక్ష్మినారాయణ, లయన్స్ క్లబ్ నాయకులు మోర భద్రేశం, కొల్లూరి ఆనందం, నలుమాచు సుధాకర్, దూస రాము, కొల్లూరి ఆంజనేయులు, బొల్లం జగదీష్, సెయింట్ మదర్ థెరిస్సా పాఠశాల ఫాదర్ కరస్పాండెంట్ నాగోతు వినోద్‌కుమార్, ట్రస్మా మాజీ కోశాధికారి కుర్మచలం రత్నాకర్, దళిత సంఘాల నాయకులు కడారి రాజలింగం, రాజేష్‌పవర్, గుర్రం మల్లారెడ్డి, ఎలిగేటి నారాయణ, డాక్యుమెంటరీ డైరెక్టర్ నాగుల వేణు, కల్లెం నవీన్‌కుమార్, తదితరులు పాల్గోన్నారు.

# పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ



**పాలకుర్తి, ప్రభాతవార్త.**
మండలంలోని కన్నాల గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి గురువారం భూమి పూజ నిర్వహించారు. సర్పంచ్ మల్క చంద్రకళ రామస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో మాట్లాడి ప్రత్యేక నిధులతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన చెప్పుకు వచ్చారు. కెసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల మౌళిక వసతులు మారాయని అన్నారు. ప్రతి గ్రామానికి పక్కా పంచాయతీ భవనాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే గ్రామ అవసరాల కోసం మిషన్ భగీరథ, మెగా పార్కులు, పల్లె ప్రకృతి వనాలతోపాటు డంపింగ్ యార్డులు, వైకుంఠ ధామాలు నిర్మించడం జరిగిందని పుట్ట మధు పేర్కొన్నారు. గత పాలకుల హయాంలో గ్రామాలు అభివృద్ధికి దూరంగా ఉండిపోయాయని ఆయన ఆరోపించారు. తెలంగాణ సాధించి పది సంవత్సరాలు అవుతున్న సందర్భంగా జరుగుతున్న దశాబ్ధి ఉత్సవాలను అందరూ విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో తెరాసా సీనియర్ నాయకులు పీట్ల గోపాల్, ఎంపిటిసి అతిఖ్, ఉప సర్పంచ్ పుట్ట రంజిత్, కన్నాల సింగ్ విండో వైస్ చైర్మన్ కుడికాల సురేష్, పంచాయతీ కార్యదర్శి రవి, స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్, మాజీ ఉప సర్పంచ్ పుప్పాల దయానంద్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఖాదర్ పాషా, వార్డు సభ్యులు మబ్బు లక్ష్మణ్, రాపల్లి అశోక్, సిరిపురం పద్మ, సయ్యద్ నహీం ఫాషా తదితరులున్నారు.

## బతుకమ్మకు ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు

### - జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్



**చొప్పదండి ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధి పొందిన బతుకమ్మకు ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందని జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్ మండల ఉపాధ్యాక్షురాలు మునిగాల విజయలక్ష్మి చందు అన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెపట్టిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన చెరువుల పండగ, బతుకమ్మ సంబురాలు కార్యక్రమంలో వారు బతుకమ్మలను ఎత్తుకుని ఊరేగింపుగా వెళ్లి ఆటపాటలతో నిమజ్జనం చేసిన అనంతరం మాట్లాడారు. అనంతరం చెరువు కట్టలమీద బోజన కార్యక్రమాలు నిర్వహించారు.

## తెలంగాణ టిఎస్‌పిఎస్సీ గ్రూప్ I పరీక్ష నిర్వహణను యుపిఎస్సీకి అప్పగించాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**
తెలంగాణ ఉద్యమ నినాదాల్లో ఒకటైన నియామకాలను సాకారం చేసేందుకు ఉద్దేశించిన విభాగం కానీ అత్యంత కీలకమైన టిఎస్‌పిఎస్‌సి పని తీరు ఏ రోజు సంతృప్తికరంగా లేదని సిపిఐ రామగుండం నగర సహాయ కార్యదర్శి మద్దెల దినేష్ ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా నిరుద్యోగులు ఎదురు చూసిన గ్రూప్ 1 పరీక్షల కోసం కష్టపడి చదివితే అతి కాస్తా కొంత మంది దుర్మార్గులు చేయబట్టి ప్రశ్నా పత్రాల లీకేజీలతో పరీక్ష రాసిన లక్షలాది మంది జీవితాలు అంధకారంలోకి నెట్టివేసినట్లయ్యిందని ఆయన ఆరోపించరారు. జూన్ 11న జరిగే తెలంగాణ టిఎస్‌పిఎస్‌సి గ్రూప్ 1 పరీక్షను యూనియన్ సర్వీస్ కమీషన్‌కు బాధ్యలు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు పూర్తిగా నమ్మకం పోయిందని, యుపిఎస్సీకి గ్రూప్ 1 పరరీక్ష నిర్వహణను అప్పగించాలని రాష్ట్ర ప్రభుతాన్ని ఆయన డిమాండ్ చేశారు.

## నోట్ పుస్తకాల పంపిణి



**చొప్పదండి ప్రభాతవార్త:**
మండల పరిధిలోనిగుమ్లాపూర్ ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థి తన జన్మదినం సందర్భంగా పాఠశాలకు నోట్ పుస్తకాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెడ్‌మాస్టర్‌కు అందజేశారు. ఈ మేరకు దుంపల జీవన్ తన పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందజేయాలని హెడ్‌మాస్టర్ రవీందర్‌రెడ్డికి 2500 విలువ గల నోట్ పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ బీసవేణి రాజశేఖర్‌గౌడ్, లింగాల అనంద్, మదిర రాజమౌళి, సంకరి మోహన్, రాయలేని శంకర్, దుంపల రాజు, తదితరులు పాల్గోన్నారు.

## పెద్దమ్మ తల్లి పట్నాలతో బోనమెత్తిన నల్ల మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
పెద్దపల్లి నియోజక వర్గంలోని చీకురాయి గ్రామంలో గురువారం పెద్దమ్మ తల్లి పట్నాల సందర్భంగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు పెద్దమ్మ తల్లి బోనం ఎత్తి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాట్లాడారు. పెద్దపల్లి నియోజక వర్గంలోని ప్రజలందరూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సిరిసంపదలు కలగుజేయాలని నల్ల మనోహర్ రెడ్డి పెద్దమ్మ తల్లిని వేడుకున్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ కులస్థులు, గ్రామ ప్రజలు, యువకులు, నల్ల ఫౌండేషన్ సభ్యులున్నారు.

## మానకొండూర్‌లో ఘనంగా పల్లెల్లో చెరువుల పండగ

### -అంబరాన్నంటిని సంబరాలు



**మానకొండూర్, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా గురువారం మండలంలోని వివిధ గ్రామాల చెరువుల వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామాలలోని అన్ని వర్గాల ప్రజలు రైతులు మత్స్య కార్మికులు మహిళలు భారీ సంఖ్యలో ర్యాలీగా డప్పుచప్పుళ్లతో, మహిళలు బోనాలతో తరలివెళ్లారు. చెరువుకట్ట వద్ద బతుకమ్మ ఆటపాటలు సాంస్కృతిక కార్యక్రమాలను ఆయ గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. పల్లెల్లోని చెరువుల వద్ద పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం చెరువుకట్టపై సహపంక్తి భోజనం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో చెరువుల కట్టవద్ద రంగురంగుల విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సులోచనశ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మోర్చాల సమ్మెళానాన్ని విజయవంతం చేయండి



**చొప్పదండి ప్రభాతవార్త:**
చొప్పదండి నియోజక వర్గంలోని కొండగట్టులో ఈ నెల 12 నిర్వహించే బిజేపి మోర్చాల సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మోర్చాల సంయుక్త సమ్మేళనం కో ఆర్డినేటర్ జాడి బాలారెడ్డి అన్నారు. ఈ మేరకు బిజేపి పట్టణశాఖ అద్యక్షులు బత్తిని ప్రశాంత్ ఆద్వర్యంలోమహాజన్ సంపర్క్ అభియాన్ వివిధ మోర్చాల సంయుక్త సమ్మేళన సమయత్త సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, నియోజక వర్గ కన్వీనర్ పేరుక శ్రావణ్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి చిల్ల శ్రావణ్, ఉపాధ్యాక్షులు గుండేటి శివశంకర్, బిజేవైఎం జిల్లా కార్యదర్శి మాచర్ల శశికుమార్, బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గుర్రం సమరసింహారెడ్డి, జిట్ట కుమార్, తదితరులు పాల్గోన్నారు.

## కొండగట్టు సమావేశాన్ని విజయవంతం చేయాలి

**చొప్పదండి ప్రభాతవార్త:**
ఈ నెల 12న ముత్యంపేట గ్రామంలోని కొండగట్టు లో నిర్వహించే మోర్చాల సమ్మేళానాన్ని విజయవంతం చేయాలని మోర్చాల సమ్మేల జిల్లా కో ఆర్డినేటర్ జాడి బాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు బిజేపి పార్టీ మండలశాఖ అద్యక్షులు మావురం సుదర్శన్ రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించిన సమ్మేళన సమయత్త కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణారెడ్డి, జిల్లా కిసాన్‌మోర్చా ఉపాధ్యాక్షులు దొంతిసారపు సంపత్, దళితమోర్చా మండల అద్యక్షులు కళ్యాణ్, బిజేవైఎం మండల అద్యక్షులు మహేష్, మహిళా మోర్చా అద్యక్షురాలు మేకల వనిత, ఒబిసి మండలశాఖ అద్యక్షులు పెద్ది వీరేశం, శక్తి కేంద్రం ఇంచార్జీ మేకల రాములు, సోషల్ మీడియా కన్వీనర్ వంశీ, కరీంనగర్ పట్టణ నాయకులు శ్రీకాంత్, తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా ఊరూరా చెరువుల పండుగ వేడుకలు

చింతపల్లి,8జూన్,(ప్రభాతవార్త):

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం చింతపల్లి మండలంలో ఊరూరా చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు.చింతపల్లి మండల కేంద్రంలో చింతపల్లి, కుర్మేడు, గొల్లపల్లి,వెంకటంపేట పలు గ్రామాలలో ఉత్సవాలలోభాగంగా బతుకమ్మలు, బోనాలు, గంగపుత్రుల ఊరేగింపు నిర్వహించి ,గ్రామాలలో ఊరేగింపుగా వెళ్లి చెరువుల వద్దకు చేరుకుని గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు. గ్రామ ప్రజలతో కలిసి అధికారులు సహపంక్తి భోజనాలు చేశారు. గొల్లపల్లి కుర్మేడు గ్రామాలలోని కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా జెడ్పీటీసి ,మాతాశిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటి చైర్మన్ కంకణాల ప్రవీణవెంకట్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవం,చెరువుల పండుగ ఎర్రటి ఎండలో నిండుకుండల్లా చెరువులు కరువును దూరం చేసిన కారణ జన్ముడు కెసిఆర్‌అని అన్నారు. కాకతీయుల చరిత్రను గుర్తు చేస్తూ మిషన్ కాకతీయ పేరుతో పూడుకుపోయిన 46 వేల చెరువులకు పూర్వవైభవాన్ని తీసుకొచ్చిన ఆధునిక కాకతీయుడు కెసిఆర్ అని అన్నారు. చెరువులంటే కుల వృత్తులకు నెలవు,ఊరి చెరువు బాగుంటే ఊరు బాగుంటుందని ఆమె అన్నారు. అందుకే ఊరు చెరువులను బాగు చేసి కరువును దూరం చేసిన ఘనత కెసిఆర్‌ది అని గుర్తు చేశారు. ఇది తెలంగాణ



సాధించిన ఫలం,కరవు తాండవం చేసిన నేల నేడు చెరువు పండుగ చేసుకుంటుందని పేర్కొన్నారు. రైతు కన్నీళ్లు తుడవడం తప్ప నీళ్లతో తుడవడం మర్చిపోయిన నేల ఇప్పుడు నిప్పులు కక్కే ఎండలో సైతం నిండుకుండలా వెలిగిపోతుందని అన్నారు. చెరువుగుండెల్లో నీటి ఊటలు మొలిపించిన ఘనుడు కెసిఆర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు ఏఈ ఈ హనుమాన్ ప్రసాద్,డిఈ సతీష్‌కుమార్, గ్రామాల సర్పంచులు,కార్యదర్శులు కుర్మేడ్ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, ఎంపిటిసి కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు అండేకార్ అశోక్, ప్రజా ప్రతినిధులు,అధికారులు ,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఊరూరా చెర్వుల సంబురాలు

మాడ్గులపల్లి, జూన్ 8 (ప్రభాతవార్త)



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం శతాబ్ది ఉత్సవాల సందర్భంగా గురువారం నిర్వహించిన చెర్వు సంబురాలను మాడ్గులపల్లి మండలవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. చెర్వు సంబురాలను పురస్కరించుకొని మహిళలు బతుకమ్మలతో కోలాటాలు భజన బృందాల ప్రదర్శనలతో డప్పుచప్పుళ్లతో గ్రామస్తులు, గ్రామపంచాయితీ కార్యాలయం నుంచి బయిలుదేరి గ్రామదేవతలకు పూజలు చేసి కట్టమైసమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. బతుకమ్మలను చెర్వుల్లో వదిలి గంగమ్మతల్లికి హారతి ఇచ్చారు. అనంతరం చెరువుకట్టల సమీపంలో సహపంక్తి భోజనాలు నిర్వహించారు. అంగరంగవైభవంగా నిర్వహించిన చెర్వుల సంబురాల ఏర్పాట్లను బిఐ డిఈఈ జనార్ధన్ గౌడ్, తహశీల్దార్ శివశంకర్, ఎంపిడిఓ దండ జితేందర్ తదితర అధికారులు పర్యవేక్షించారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ నరేష్, ఎఎస్ఐ జాఫర్‌ల ఆధ్వర్యంలో పోలీసులు గస్తీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండలంలోని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, మండల, గ్రామస్థాయి అధికారులు, మండల ప్రజలు పాల్గొన్నారు.

# మిషన్ కాకతీయతో చెరువులకు పునర్జీవనం

దేవరకొండ,8జూన్,(ప్రభాతవార్త):

ముఖ్యమంత్రి చేపట్టిన మిషన్ కాకతీయతో చెరువులకు పునర్జీవనం వచ్చిందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మండలంలోని కొండభీమనపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం చెరువుల పండుగ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు.ముందుగా ఎమ్మెల్యేకుగ్రామ సర్పంచ్ మునుకుంట్ల విద్యావతి వెంకట్‌రెడ్డితోపాటు అధికారులు,గ్రామ ప్రజలు,పార్టీ నేతలు అపూర్వ స్వాగతం పలికారు. బోనాలు,బతుకమ్మలతో ఊరేగింపుగా చెరువు వద్దకు చేరుకుని శ్రీ కనకదుర్గామాత ఆలయంలో ఎమ్మెల్యేతోపాటు పార్టీ నేతలు,అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఊరూరా చెరువుల పండుగకు విశేష ఆదరణ లభించిందన్నారు. తెలంగాణలో నాడు ఎండిన చెరువులు నేడు నిండుకుండల్లా తలపిస్తున్నాయని, మిషన్ కాకతీయ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు.అనంతరం పార్టీ నేతలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను కొనియాడారు. ఆర్డీవో గోపిరామ్, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్,ఎన్ఆర్ఐ మునుకుంట్ల



తిరుమల్‌రెడ్డి మండల రైతుబంధు అధ్యక్షుడు మునుకుంట్ల వెంకట్‌రెడ్డి, ఎంపిడిఓ ఆర్‌కె శర్మ,పార్టీ నేతలు కడారి తిరుపతయ్య, కడారి సైదులు,నీటిపారుదలశాఖ అధికారులు,నాయకులు,ప్రజలు, భారీఎత్తున పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

దేవరకొండ,8జూన్,(ప్రభాతవార్త):

దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని అన్నిమండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తానని



ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ హామీ ఇచ్చారు.గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా జర్నలిస్టులంతా ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను కలిసి సమస్యల పరిష్కారం కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రెస్ అకాడమి ద్వారా జర్నలిస్టులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచిందని గుర్తు చేశారు. జర్నలిస్టుల వినతికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నియోజకవర్గంలోని జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇప్పించడానికి ప్రత్యేక చొరవ తీసుకుంటానని పేర్కొన్నారు. టియు డబ్ల్యూజె 143 డివిజన్ అధ్యక్షుడు కొమ్మినేని ఆంజనేయులు ఆధ్వర్యంలో జర్నలిస్టులందరూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జర్నలిస్టుల సంఘం డివిజన్ నాయకులు, వివిధ మండలాల నాయకులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పీర్ల కొట్టం రేకులు ఈదురు గాలుకు గాలిలో .

వలిగొండ, (ప్రభాతవార్త) :



వలిగొండ పట్టణంలో గురువారం సాయంత్రం కురిసిన వర్షం, ఈదురు గాలులకు వలిభాష పీర్ల కొట్ట రేగులు ఎగిరి పడి పక్కన ఉన్న ఇంటిపై పడ్డాయి. బుధవారం రెడ్లరేపాక, గురువారం వలిగొండ పట్టణంలో భారీ ఈదురుగాలులు వీచడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. వలిభాష పీర్ల కొట్టాన్ని దాతలు ముందుకు వచ్చి పక్క నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం స్పందించి అయిన నూతన పార్లీ కొట్టం ఏర్పాటు చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## యాదాద్రి ఎగ్జిక్యూటివ్‌ను ఇంజనీర్‌ను కలిసిన బీఆర్ఎస్ నేత రామన్

యాదగిరిగుట్ట, (ప్రభాతవార్త) :



తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ సంఘాల ఉపాధ్యక్షులు, యాదాద్రి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామారావును గురువారం బీఆర్ఎస్ నాయకులు కందుల రామన్ మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి ఘనసన్మానం చేశారు.

## టీపిఎస్‌సీప యాదగిరిగుట్ట మండల నూతన కమిటీ ఎన్నిక

### -అధ్యక్షులుగా ధీకొండ జోగయ్య, ప్రధాన కార్యదర్శిగా రాగి సహాదేవ్

యాదగిరిగుట్ట, (ప్రభాతవార్త) :



యాదగిరిగుట్ట పట్టణ పద్మశాలి అన్నదానసత్రం భవనంలో గురువారం మార్గం యాదగిరి అధ్యక్షతన తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ (టీపిఎస్‌సీపి) యాదగిరిగుట్ట మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలు ఆ కమిటీ జిల్లా అధ్యక్షులు శెట్టి బాలయ్య, ప్రధాన కార్యదర్శి వెంకటేశం పర్యవేక్షణలో జరిగగా మండల సంఘం అధ్యక్షులుగా ధీకొండ జోగయ్య, ప్రధాన కార్యదర్శి రాగి సహాదేవ్, సంయుక్త కోల ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తదుపరి సమావేశంలో పూర్తి కార్యవర్గమును ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. వయో వృద్ధుల సంక్షేమం అభివృద్ధి కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

కొండమల్లేపల్లి, జూన్ 8 (ప్రభాతవార్త)



ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రధానోపాధ్యాయుడు మంథ సత్యనారాయణ అన్నారు. గురువారం కొండమల్లేపల్లి పట్టణంలోని పాతవూరులో హెచ్ఎం, ఉపాధ్యాయులు ప్రొ.జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య, రెండు జతల యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, నాణ్యమైన మధ్యాహ్న భోజనం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నైపుణ్యం కలిగిన ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో బోధన చేస్తున్నట్లు తెలిపారు. బడీడు పిల్లలను బడుల్లో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వ చర్యలు తీసుకుంటుందన్నారు. మన ఊరు-మన బడి మన బస్తీ-మన బడి కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలలు కార్పోరేట్ స్థాయిలో తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కొర్ర లోక్యానాయక్, నల్లా నర్సింహా, అక్కిరెడ్డి, ఈదయ్య, జగదీష్, లింగారెడ్డి, కలమ్మ, సరస్వతి, ఉమామహేశ్వరి, సైదానాయక్, పిజె నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఊరూర చెరువుల పండుగ..పలు చోట్ల కోలాటాలు, బోనాలు





మిర్యాలగూడ రూరల్, జూన్ 8 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్‌లో సర్పంచ్ బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి) అధ్వర్యంలో ఊరూర చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్ల మోతు భాస్కర్‌రావు పాల్గొని బోనాల ర్యాలీని ప్రారంభించారు. మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని కోలాటాలు, నృత్యాలు చేశారు. అనంతరం మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతి తలపై బోనం ఎత్తుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్డీఓ చెన్నయ్య, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, ఎంపిటిసి సుజాత, సర్పంచ్ వెంకట్రామానాయక్, బిఆర్ ఎస్ నాయకులు బాలు, గోవింద్, సత్య నారాయణ, పంచాయతీ కార్యదర్శి గజ్జెల అనిత తదితరులు పాల్గొన్నారు. అనంతరం మిర్యాల గూడ మండలం గోగువారిగూడెం గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చందర్‌నాయక్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలో ఘనంగా ఊరూర చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ దుండిగాల యాదమ్మశ్రీనివాస్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ మండలంలోని 23 గ్రామ పంచాయతీల్లో ఘనంగా చెరువుల పండుగను నిర్వహించారు.

## సాగునీటికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న కెసిఆర్ ప్రభుత్వం

మఠంపల్లి జూన్ 8 ప్రభాతవార్త



కెసిఆర్ ప్రభుత్వం సాగునీటికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గుర్రంబోడుతండాలో ఎంపిపి ముడావత్ పార్వతి ఆధ్వర్యంలో నిర్వహించిన చెరువులు, సాగునీటి దినోత్సవం, లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ గ్రామానికి వెళ్లి చూసినా వేసవికాలంలో చెరువులు నిండుకుండలా ఉన్నాయంటే కెసిఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువులను పూడికతీయించి చెరువులలో నీరు నిల్వ ఉండేలా ఎంతో అద్భుతమైన పథకాన్ని రూపొందించారని, సిఎం దూరదృష్టితో ప్రాజెక్ ల రీడిజైన్‌తో సాగు నీటిరంగంలో తెలంగాణ ఎంతో ఉన్నతస్థాయికి చేరిందన్నారు. అత్యధిక శాతం ప్రాజెక్ట్ లకు నిధులు కేటాయించి ప్రాజెక్టులను శరవేగంగా నిర్మాణం చేశారన్నారు. ఇరిగేషన్ రంగంలో తెలంగాణ రాక ముందు ఈ ప్రాంతం సాగునీరు లేక, కరెంటు లేక వ్యవ సాయం చేసే పరిస్థితి ఉండేది కాదన్నారు. బతుకు దెరువుకోసం ఇతర రాష్ట్రాలకు వలసపోయిన రోజులు ఉన్నాయన్నారు. కెసిఆర్ అధికారం లోకి వచ్చిన తర్వాత సాగునీటికి, వ్యవసాయ రంగానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చి వ్యవసాయంను పండుగలా చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జగన్‌నాయక్, మాజీ ఎంపిపి కొండానాయక్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు,

## ఊరూరా ఘనంగా చెరువుల పండగ

నాగారం 08 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నాగారం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో గురువారం చెరువుల పండగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మలు బోనాలతో డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా కట్ట మైసమ్మ వద్దకు వెళ్లి తల్లికి బోనాలు సమర్పించి బతుకమ్మలు చెరువులో వదిలారు. అనంతరం మైసమ్మ తల్లికి యాటపోతును సమర్పించి కట్ట మైసమ్మ వన భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిచంద్రప్రసాద్, పిఆర్ డిఈ కొండయ్య, ఇరిగేషన్ డిఈ పిచ్చయ్య, ఎంపిడిఓ శోభరాణి, సూపరిండెంట్ ముత్తయ్య, సర్పంచ్‌లు నరసింహా రెడ్డి, వేల్పుల సాలయ్య, మల్యాల ఈశ్వరమ్మ, కుంటపల్లి సుధాకర్, షేక్ నాగుల్ మీరా, నరసింహారావు, పుష్పమాల, సత్తిరెడ్డి, పేరాల సరిత యాదగిరి, ప్రేమలత వెంకటరెడ్డి, శోభ లింగమల్లు, స్వప్న, కరుణాకర్, గణేష్, స్వరూప ప్రశాంత్, ఎంపిటిసిలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఊరూరా చెరువుల పండుగ

డిండి, జూన్ 8 ప్రభాతవార్త

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండల వ్యాప్తంగా ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమాన్ని ఎంతో వైభవం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో మహిళలతో బతుకమ్మలు,బోనాలు ఊరేగింపులు, చెరువు కట్టల వద్ద అమ్మవారికి యాటలు కోసి భోనాలను సమర్పించి భోజనాలను ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా చెరువు కట్టల వద్ద పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా డిండి మత్స్య సహకార సంఘం చైర్మన్ మేకల కాశన్న, డిండి సర్పంచి మేకల సాయమ్మకాశన్నలు మాట్లాడుతూ మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువుల పునరుద్ధరణతో చెరువుల కింద ఆయకట్టుకు సాగునీరు సమృద్ధిగా అందుతుందన్నారు. భారతదేశంలో కొన్నిచోట్ల భూగర్భ జలాలు అడుగంటుకపోతున్నప్పటికీ తెలంగాణలో మాత్రం చెరువులు నిండుకుండల్లా దర్శనమిస్తున్నాయన్నారు. రాష్ట్రంలోని అన్ని జలాశయాల్లో చేప, రొయ్య పిల్లల పెంపకాన్ని చేపట్టి, వాటిపై హక్కులను మత్స్యకారులకే కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఋషిపాక వెంకటయ్య, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు బాదమోని శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు ఎంఎ కలీం, బలుముల తిరుపతయ్య, పోలం ఈశ్వరయ్య, పోలం తిరుపతయ్య, వీఆర్ఏ శ్రీను, వార్డ్ మెంబర్లు నిరంజన్, బాలయ్య, తాసిల్దార్ చంద్రశేఖర్, ఆర్ఐ శ్యాంనాయక్, శాంతిగూడెం సర్పంచి ఇందిరా భాస్కర్‌రెడ్డి, డిండి ఎస్ఐ దేరంగుల సైదులు, పంచాయతీ కార్యదర్శి శరత్చంద్ర, గాయాల రాఘవేందర్, గాజుల రాములు తదితరులు పాల్గొన్నారు.



## స్వరాష్ట్రంలో మత్స్య రంగానికి ఊపిరి

- జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ
- ఘనంగా ఫిష్ ఫుడ్ ఫెస్టివల్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



తెలంగాణ ఏర్పడిన నాటి నుండి మత్స్య రంగాన్నికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు.తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మత్స్య శాఖ అధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో రైతుబజార్‌లో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మత్స్య రంగానికి ఊపిరి పోసిన ఘనత సిఎం కేసిఆర్ దేనని అన్నారు.మత్స్య రంగం పెంపొందడం వల్ల ఎంతో మంది కుటుంబాలకు ఉపాధి లభించిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా అన్ని జలాశయాలు, చెరువులు నిండు కుండల ఉండడం వల్ల మత్స్య సంపదను పెంపొందించుకోవడం జరిగిందన్నారు. మత్స్య రంగం అభివృద్ధికి వెయ్యి కోట్లు ఖర్చు చేసిందన్నారు. నిరుద్యోగ మహిళలకు ప్రత్యేకంగా 150 మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్లెట్లు సరఫరా చేసి మెగ ప్రాజెక్టును అమలు చేసిన మెదటి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని అన్నారు.600 మందికి మహిళలకు సాధికారత కల్పించుటకు ఉత్పత్తి శిక్షణ అందించడం జరిగిందన్నారు. జిల్లాలో అక్వా హబ్ కోసం ప్రణాళికలు చేయబడినవి అన్నారు.దీని వల్ల 1లక్ష 24వేల టన్నుల చేపల ఉత్పత్తితో 5000 మందికి ప్రత్యక్ష ఉపాధిని కల్పించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్స్‌టైల్స్ కార్పోరేషన్ చైర్మన్ గూడురి ప్రవిణ్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ఎంపిపి పడిగేల మానస, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కరకట్ట నిర్మించి కాలని వాసులను కాపాడాలి

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ముష్టిపల్లి రాజీవ్‌నగర్ కాలని వాసులకు అన్యాయం చేస్తే ఊరుకోం అని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అన్నారు. గురువారం రాజీవ్‌నగర్ లో 150 ఇండ్లను మున్సిపల్ అధికారులు కుల్చివేయడానికి రెడ్ మార్క్ ఇచ్చిన ఇండ్లను పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ పరిశీలించారు. ఈసందర్భంగా సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వలు ఇంటి స్థలం పట్టాలను ఇవ్వడం జరిగిందన్నారు. చెరువులో నీరు రావడంతో వీరిని కాలి చేయాలని రెడ్‌మార్క్‌ను ఇచ్చి కాలి చేయాలని అనడం సరికాదని వీరి సమస్యను పరిష్కరించాలని అన్నారు. కాలని వాసులకు కరకట్ట నిర్మించి వారికి శ్వాశత పరిష్కరం చూపాలని డిమాండ్ చేశారు. వీరు ఇక్కడి కాలి చేయడం జరుగుతే ఆత్మహత్యలు చేసుకోవడానికి సిద్ధం అని అన్నారు. ప్రభుత్వం స్పందించి సమస్యను త్వరగా పరిష్కరించాలని అన్నారు. రాబోయే వర్షా కాలం వరకు వీరి సమస్యను పరిష్కరించాలని అన్నారు. 2022 వరకు ప్రభుత్వం ఆదాయం కొరకు గరిపట్టిల వసూలు చేయడం జరిగిందన్నారు. గతంలో అధికారులు కరకట్ట నిర్మించడం జరుగుతుందని కందకం తీయడం జరిగిందన్నారు. కాలనిలో మౌళిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

# మిషన్ కాకతీయ పథకం దేశానికే ఆదర్శం





### - రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

**ధర్మపురి,ప్రభాతవార్త :** సమైక్య ఆంధ్రపాలనలో పాలకులు రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని,తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో సాగునీటి కోసం అధిక ప్రధాన్యతనిచ్చారని,మిషన్ కాకతీయ పథకం దేశానికే ఆదర్శమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా ఊరూరా చెరువుల పండగ కార్యక్రమాన్ని నిర్వహించగా మండలంలోని దమ్మన్నపేట బుద్దేష్పల్లి గ్రామంలోని చెరువులను గురువారం మంత్రి కొప్పుల ఈశ్వర్ నాయకులు,రైతులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని మహిళలు బోనాలతో స్వాగతం పలికి ఊరేగింపుగా వెళ్లారు.సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత పాలకులు చెరువుల విషయంలో గొలుసుకట్టు వ్యవస్థను నిర్వీర్యం చేశారని,ముఖ్యమంత్రి కెసిఆర్ చెరువుల అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపడంతో సాగునీటి విషయంలో రైతులకు ఎంతో మేలు జరిగిందని అన్నారు.ప్రస్తుతం రైతులు అన్ని విషయాల్లో సంతృప్తికరంగా ఉన్నారని రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతి కోసం పని చేస్తాం

మొదటి పేజి తరువాయి..

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



సుమారు 500 మంది ప్రజలు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి తగు ఆరోగ్య సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీసు సేవలు మరింత దగ్గర అవడానికి పోలీస్ ఉన్నది మీకోసం మీ భద్రత కోసమే అనే నమ్మకం కలగడం కొరకు మీ కోసం పోలీసులు అనే కార్యక్రమంలో భాగంగా రుద్రంగి మండలంలోని మారుమూలలో ఉన్న గ్రామాల ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చొరవ తీసుకొని రుద్రంగి మండలంలోని మానాల గ్రామంలో నిపుణులైన వైద్య బృందంతో ఉచిత మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసి పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశామని అన్నారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్య సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించరాదని ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకొని ఆ సమస్యలను తొలగించుకోవాలని సూచించారు. జిల్లాలో మారుమూల ప్రాంతంలో నివసించే ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం జిల్లా పోలీసుశాఖ ఎల్లప్పుడూ కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఎంపీపీ గంగం స్వరూప, జడ్పీటీసీ గట్ల మీనయ్య, వైస్ ఎంపీపీ భూమయ్య, డా.విక్రమ్ సింహారెడ్డి, న్యూరో ఫిజిషియన్ డా.అరుణ జనరల్ మెడిసిన్, డా.నీలిమ, పిల్లల డాక్టర్, లక్ష్మి ప్రియా జనరల్ మెడిసిన్, డా.అభినయ్ ఎంబిబిఎస్, డా.రవీందర్, డా.యాదగిరిగౌడ్, సిఐలు మొగిలి, కిరణ్, ఎస్ఐ ప్రభాకర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వం గంగపుత్ర, ముదిరాజ్‌లకు పెద్దపీట

### చేపలు ఉత్పత్తిలో దేశంలోనే నెంబర్‌వన్ తెలంగాణ రాష్ట్రం

### వేసవికాలంలో నిండుకుండలా చెరువులు,కుంటలు

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వం గంగపుత్రుల ముదిరాజ్‌ల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నదని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఫిష్‌ఫుడ్ ఫెస్టివల్ చేపల ఆహార పండుగ కార్యక్రమాన్ని ప్రారంభించి,వివిధ చేపల ఆహార వంటకాలను పరిశీలించి రుచి చూసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.ఎమ్మెల్యే మాట్లాడుతూ కొండ పోచమ్మ,మల్లన్న సాగర్,మిడ్ మానేరు ప్రాజెక్టులలో చేపలను పెంచి,వివిధ ఆయకట్టు బాగు చేసుకొని మత్స్య సంపద అభివృద్ధి,చేపలను పెంచి గంగపుత్రుల,ముదిరాజ్‌ల కుల వృత్తులకు పెద్దపీట వేయడం జరిగిందని,దేశంలో వైశాల్యంలో 10వ స్థానంలో ఉన్న తెలంగాణ మంచినీటిలో పెరిగే చేపల ఉత్పత్తిలో దేశంలో నంబర్‌వన్‌గా మారిందని అన్నారు.రాష్ట్రంలో నీలి విప్లవం ముఖ్యమంత్రి ఆలోచన విధానంకు నిదర్శనమని అన్నారు.గంగపుత్రులు అభివృద్ధికి నిధులు కేటాయించి వారికి మోపెడ్‌లు,వలసలు,సేఫ్టీ జాకెట్,తెప్పలు,ఉచిత చేపలు,రొయ్యలు,పంపిణీ కార్యక్రమం చేపట్టింది.నియోజకవర్గంలో 172 చెరువులను 47 కోట్లతో మిషన్ కాకతీయలో భాగంగా పూడిక తీత చేయడం జరిగింది.నాడు సేద్యం కష్టం నేడు ఇష్టంగా మారిందని అన్నారు.చెరువుల పైన ఆధారపడి జీవనం సాగిస్తున్న ప్రతి ఒక్కరికీ చెరువుల పండగ శుభాకాంక్షలు అన్నారు.ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిచేసిన ఘనత కెసిఆర్ గారిది,తెలంగాణ రాష్ట్రం అని అన్నారు.జెడ్పిచైర్‌పర్సన్ మాట్లాడుతూ చేపల ఆహారం శరీరానికి మంచిది అని వైద్యులు సూచిస్తారని అన్నారు.ప్రజలకు చేపల ఆహారంపై అవగాహన కోసమే ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ చేస్తున్నామని అన్నారు.జిల్లాలో 15 వేల సభ్యులు ఉన్న సొసైటీ గంగపుత్రులు అని అన్నారు. గంగపుత్రులు, ముదిరాజ్‌లకి అండగా కెసిఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత,మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,ఎఫ్‌సిఎస్ చైర్మన్ గుమ్ముల అంజయ్య,కోరుట్ల వెటర్నరీ కాలేజి డీన్ మాధవరావు,కౌన్సిలర్‌లు బోడ్ల జగదీష్,అల్లే గంగసాగర్,ఎఫ్‌సిఎస్ డైరెక్టర్ ఆరుముల్ల పవన్,ఎఫ్‌సిఎస్ మాజీ అధ్యక్షులు జంబర్తి శంకర్,నాయకులు వేణు, మహేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కుల, చేతి వృత్తుల వారు ఆర్థిక సహాయం కోసం జూన్ 20లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించాలి



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జూన్ 20లోపు బిసి కుల, చేతి వృత్తుల వారు ప్రభుత్వం అందించే ఒక లక్ష ఆర్థిక సహాయం కోసం దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ బీసీ కుల వృత్తులు, చేతి వృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని, బిసి కుల, చేతి వృత్తులు చేసుకునే ప్రజలు ఆన్‌లైన్‌లో జూన్ 20లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. నాయిబ్రాహ్మణ, రజక, సాగర ఉప్పర, కుమ్మరి, అవుసుల, కంసాలి, కమ్మరి, కంచరి, వడ్రంగి, కృష్ణబలిజ పూసల, మేదర, వడ్డెర, ఆరేకటిక, మేర, ఎంబిసి కుల వృత్తుల వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించేందుకు అర్హులని, గత 5 సంవత్సరాల లోపు ఆర్థిక సహాయం లబ్ధి పొందిన వారు అనర్హులని తెలిపారు. దరఖాస్తు దారుల అర్హత వయస్సు 18 నుంచి 55 సంవత్సరాల మధ్య ఉండాలని, వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 50వేలు, పట్టణ ప్రాంతాల్లో 2లక్షలు ఉండాలని అన్నారు. బిసి కుల, చేతి వృత్తుల ఆర్థిక సహాయం కోసం అర్హత కలిగిన లబ్ధిదారులు ఆన్‌లైన్‌లో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు, పాస్ పోర్టు సైజ్ ఫొటో, బ్యాంక్ పాస్ బుక్ జత చేస్తూ జూన్ 20లోపు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.


వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సిరిసిల్ల జిల్లా: రుద్రంగి, బోయినపల్లి
జగిత్యాల: మేడిపల్లి, సారంగపూర్, బుగ్గారం
కరీంనగర్: కరీంనగర్ టౌన్, రూరల్, క్రైం, హుజూరాబాద్ టౌన్, రూరల్
పెద్దపల్లి జిల్లా: పెద్దపల్లి టౌన్, రూరల్, క్రైం కమాన్‌పూర్, అంతర్గాం, రామగుండం
సంప్రదించాల్సిన చిరునామా
జె. వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్: 8008003364